


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

**తెలంగాణ**




సంపుటి :04 | సంచిక 338 | హైదారాబాద్ | సంపాదకులు బి అనిల్ కుమార్ | సోమవారం 28-07-2025 | పేజీలు:12 | వెల:6.00 రూ

# ఛత్తీస్ గఢ్ లో మరో ఎన్ కౌంటర్

**బీజాపూర్ జిల్లాలో ఎదురుకాల్పులు**
**మృతులపై రూ.17 లక్షల రివార్డు**
**భారీగా ఆయుధాలు స్వాధీనం**




**అక్షరవిజేత,డెస్క్:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో ఎన్ కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలు జరిపిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ఇద్దరు మహిళా మావోయిస్టులు కూడా ఉన్నారు. మృతులపై

# రేవంత్ రెడ్డి నుంచి మాటలు కాదు... చేతలు కావాలి: హరీశ్ రావు




నాగర్ కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడలోని బాలికల వసతి గృహంలో ఫుడ్ పాయిజనింగ్
అస్వస్థతకు గురైన బాలికలు
బాలికలను పరామర్శించిన బీఆర్ఎస్ నేత హరీశ్ రావు

# టీ బీజేపీ చీఫ్ అసత్యాలు మాట్లాడుతున్నారు

## మంత్రి పొన్నం ఫైర్




**అక్షరవిజేత,డెస్క్:** బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావుకి మంత్రి పొన్నం ప్రభాకర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రామచంద్రరావుకి గ్రామీణ ప్రాంతాలు, వ్యవసాయం, ఎరువులు ఎక్కడి నుంచి వస్తాయో సరిగా తెలియనట్లు ఉందని విమర్శించారు. మిగతా అన్నిరకాల విత్తనాలు, నీళ్లు, విద్యుత్ అన్ని రకాల వస్తువులు రాష్ట్రాలు ఇస్తాయని.. ఎరువుల తయారీ కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉంటాయని వెల్లడించారు. తెలంగాణలో కాంగ్రెస్

# చంద్రబాబు పోరాడుతున్నారు మరి రేవంత్ ఏం చేస్తున్నారు

## కవిత ప్రశ్నల వర్షం

2



**అక్షరవిజేత,డెస్క్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మిర్చి రైతుల కోసం ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పోరాడుతున్నారని.. కానీ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ఫ్లైట్‌మోడ్‌కు వెళ్లిపోయారని విమర్శించారు.ఆదివారం వరంగల్ లో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. వరంగల్‌లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించారని.. కానీ దానిని ఇప్పటికీ

## ఆపరేషన్ సిందూర్‌లో మేడిన్ ఇండియా ఆయుధాలు సత్తా చాటాయి: ప్రధాని మోదీ




తమిళనాడులో పర్యటించిన ప్రధాని మోదీ
పలు ప్రాజెక్టులను ప్రారంభించిన ప్రధాని
భారత్‌లో తయారైన ఆయుధాలు ఉగ్రవాదుల గూళ్లను నేలమట్టం చేయడంలో కీలక పాత్ర పోషించాయన్న మోదీ

# మన ఖర్మ కాలి రేవంత్ రెడ్డి..

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు





**అక్షరవిజేత,డెస్క్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏపీలోని బీజేపీ ఎంపీ సీఎం రమేష్ మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. అలాంటి వేళ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఉన్నంత కాలం బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఏ పార్టీతో బీఆర్ఎస్ పొత్తు పెట్టుకోదని ఆయన కుండ బద్దలు కొట్టారు. కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయితేనే మన కష్టాలు పోతాయని తెలంగాణ ప్రజలకు ఆయన తెలిపారు.ఆదివారం జయశంకర్ భూపాలపల్లి

## కేటీఆర్ గురించి సీఎం రమేశ్ చెప్పింది నిజమే: బండి సంజయ్

కేటీఆర్, సీఎం రమేశ్ మధ్య మాటల యుద్ధం
తన వల్లే కేటీఆర్ సిరిసిల్లలో గెలిచాడన్న సీఎం రమేశ్
సీఎం రమేశ్ తో కేటీఆర్ చర్చకు సిద్ధంగా ఉండాలన్న బండి సంజయ్




# థాయ్‌లాండ్, కంబోడియా మధ్య ఘర్షణలపై ట్రంప్ కీలక ప్రకటన




మరోసారి శాంతి దూతగా మారిన ట్రంప్
థాయ్‌లాండ్, కంబోడియా మధ్య గత మూడు రోజులుగా ఘర్షణలు
ఇరు దేశాల మధ్య ఘర్షణలకు త్వరలోనే ముగింపు అన్న ట్రంప్

## రేవంత్ రెడ్డి నుంచి మాటలు కాదు... చేతలు కావాలి: హరీశ్ రావు

మొదటి పేజీ తరువాయి,

నాగర్ కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడలోని బాలిక వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ జరగడంపై బీఆర్ఎస్ నేత హరీశ్ రావు స్పందించారు. ఫుడ్ పాయిజన్ కు గురై చికిత్స పొందుతున్న బాలికలను హరీశ్ రావు నేడు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నుంచి మాటలు కాదు... చేతలు కావాలని స్పష్టం చేశారు. "గతంలోనూ ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు జరిగితే, మరోసారి ఇలాంటివి చోటుచేసుకుంటే చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి అన్నారు... మరి ఉయ్యాలవాడ ఘటన ఎలా జరిగింది? సీఎం ఆదేశాలు అధికారులు పాటించడం లేదా? ఢిల్లీకి వెళ్లడానికి దొరికిన సమయం, విద్యార్థుల సమస్యలపై మాట్లాడేందుకు దొరకదా? ఫుడ్ పాయిజనింగ్ అంశాన్ని అసెంబ్లీలో చర్చకు పెట్టాలి... మానవ హక్కుల కమిషన్, హైకోర్టు వీటిని సుమోటోగా స్వీకరించి విచారణ జరపాలి... రేవంత్ రెడ్డీ... మాపై కోపం ఉంటే మమ్మల్ని జైల్లో పెట్టండి... అంతేగానీ విద్యార్థుల భవిష్యత్ తో ఆడుకోకండి" అంటూ హరీశ్ రావు వ్యాఖ్యానించారు.

## ఛత్తీస్ గఢ్ లో మరో ఎన్ కౌంటర్

మొదటి పేజీ తరువాయి,

మొత్తం రూ. 17 లక్షల రివార్డు ఉంది.డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ దళాలు బాసగూడ, గంగలూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని దక్షిణ-పశ్చిమ కారిడార్‌లో మావోయిస్టుల కార్యకలాపాలపై నిర్దిష్ట నిఘా సమాచారం మేరకు ఆపరేషన్ ప్రారంభించాయి. నిన్న సాయంత్రం ప్రారంభమైన కాల్పులు రాత్రంతా అడపాదడపా కొనసాగాయి. మృతి చెందిన మావోయిస్టులను హుంగా, లక్కె , భీమే, నిహాల్ అలియాస్ రాహుల్ గా గుర్తించారు. వీరంతా నిషేధిత సీపీఐ (మావోయిస్టు) సౌత్ సబ్ జోనల్ బ్యూరోకు చెందినవారని అధికారులు తెలిపారు.ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి భద్రతా సిబ్బంది భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. వీటిలో ఒక ఎస్ఎల్ఆర్ రైఫిల్, ఒక ఇన్సాస్ రైఫిల్, ఒక .303 రైఫిల్, ఒక 12 బోర్ గన్, ఒక బీజీఎల్ లాంచర్, ఒక సింగిల్ షాట్ 315 బోర్ రైఫిల్, ఒక ఏకే-47 ఉన్నాయి. అనేక మ్యాగజీన్‌లు, లైవ్ రౌండ్లు, గ్రనేడ్‌లు, బీజీఎల్ సెల్‌లు, మావోయిస్టు సాహిత్యం, నిత్యావసర వస్తువులు కూడా స్వాధీనం చేసుకున్నారు.

## టీ బీజేపీ చీఫ్ అసత్యాలు మాట్లాడుతున్నారు

మొదటి పేజీ తరువాయి,

ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు బీజేపీ నేతలు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.ఆదివారం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రానికి సరైన విధంగా ఎరువులు సరఫరా చేయమంటే చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేంద్రప్రభుత్వం ఎరువులు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తల్లేదని బీజేపీ నేతలు మాట్లాడటం సరికాదని హితవు పలికారు. దేశంలో 29 రాష్ట్రాల్లో తెలంగాణ పట్ల కేంద్రప్రభుత్వం వివక్ష పూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రామచంద్రరావు మాటలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ వెళ్లి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దగ్గర కూర్చొని తెలంగాణ రైతులకు అవసరమైన ఎరువులు సరఫరా చేయించాలని కోరారు మంత్రి పొన్నం ప్రభాకర్. రైతుల దగ్గర తమకు రాజకీయాలు అవసరం లేదని స్పష్టం చేశారు. యావత్ రైతాంగం ఎరువులు కావాలని డిమాండ్ చేస్తోందని.. కేంద్ర ప్రభుత్వాన్ని ఎరువులు సరిపడా సరఫరా చేయాలని తాము కోరుతున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత కేంద్రమంత్రిని కలిశారని.. ఎరువులు సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారని గుర్తుచేశారు. బీజేపీ నాయకత్వానికి కనీసం దున్నపోతు మీద వాన పడ్డట్లుగా కూడా లేదని విమర్శించారు. కాంగ్రెస్ ఎరువులు దాచిపెడుతోందని రామచంద్రరావు అసత్యాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు మంత్రి పొన్నం ప్రభాకర్. కేంద్ర ప్రభుత్వం నుంచి ఎరువులు వచ్చిన స్టాక్ ఎంత.. సరఫరా ఎంత రావాల్సిందో ముందు తెలుసుకోవాలని సూచించారు. రామచంద్రరావు వెంటనే ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వాన్ని అడిగే ప్రయత్నం చేయాలని కోరారు. వ్యవసాయం, రైతులు, పల్లెలు, బీసీలు, ఎస్సీ, ఎస్టీలు అంటే ఆయనకి తెలియదని.. హైదరాబాద్‌లో కూర్చొని ఏది పడితే అది మాట్లాడతానంటే నడవదని హెచ్చరించారు. రైతులు అర్థం చేసుకోవాలని.. ఎరువులు కేంద్రం పరిధిలో ఉంటాయని చెప్పుకొచ్చారు. అన్నదాతలను ఇబ్బంది పెట్టే విధంగా బీజేపీ నేతలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణకు సరిపడా ఎరువులు ఇవ్వాలని రైతుల పక్షాన కేంద్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేస్తున్నామని అన్నారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

## చంద్రబాబు పోరాడుతున్నారు.. మరి రేవంత్ ఏం చేస్తున్నారు కవిత ప్రశ్నల వర్షం

మొదటి పేజీ తరువాయి,

ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిండా ముంచిందని ఆరోపించారు ఎమ్మెల్సీ కవిత.సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ రైతులను నమ్మించి మోసం చేశారని మండిపడ్డారు. రైతు రుణమాఫీ చేస్తామంటే రుణాలు అధికంగా తెచ్చుకున్నారని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి కౌలు రైతులను మర్చిపోయారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల లబ్ధికోసమే కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి హాఫ్ సెంచరీ సార్లు ఢిల్లీకి వెళ్లివచ్చినా ఫలితం లేదని ఎద్దేవా చేశారు ఎమ్మెల్సీ కవిత.పసుపు రైతుల కోసం కేంద్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి ఒక్క ఉత్తరం కూడా ఎందుకు రాయలేదని ప్రశ్నించారు. ఈ విషయంపై కాంగ్రెస్ నేతలను రైతులు నిలదీయాలని పిలుపునిచ్చారు. నకిలీ విత్తనాలు అమ్ముతుంటే స్థానిక మంత్రి ఏం చేస్తున్నారు..? అని నిలదీశారు. మామునూరు ఎయిర్ పోర్ట్‌కు రాణిరుద్రమ ఎయిర్ పోర్ట్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఏపీ ఎంపీ సీఎం రమేష్ మాజీ మంత్రి కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలపై తాను స్పందించనని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.

## మన ఖర్మ కాలి రేవంత్ రెడ్డి..

మొదటి పేజీ తరువాయి,

*జిల్లాలోని మొగుళ్లపల్లిలో కేటీఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎరువుల కోసం యుద్ధం చేయాల్సి వస్తోందన్నారు. నల్లబెల్లిలో మహిళా రైతుపై నాన్ బెయిలబుల్ కేసు పెట్టారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. ఇదేనా ప్రభుత్వం నడిపే పద్ధతి..? అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు.పాలిచ్చే బర్రెను పక్కన బెట్టి తన్నే దున్నపోతును తెచ్చుకున్నారంటూ వ్యాఖ్యానించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ఏమైంది..? అంటూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కరోనా సంక్షోభంలోనూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఎక్కడా ఆగ లేదని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు అన్నీ ఉన్నా.. పథకాలు మాత్రం అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అటు ఇటు కానోడు పరిపాలిస్తే ఇలాగే ఉంటుందంటూ రేవంత్ రెడ్డి పాలనపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇలాంటి ఇజ్జత్ లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినే చూస్తున్నానని ఆయన వ్యంగ్యంగా అన్నారు. మన ఖర్మ కాలి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడన్నారు. ప్రభుత్వం ఎటుంటే పోలీసులు అటుంటరని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలంటూ పార్టీ కేడర్‌కు ఆయన స్పష్టం చేశారు. తద్వారా అధికార కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ కార్యకర్తలకు ఆయన సూచించారు.మరోవైపు సెప్టెంబర్ 30వ తేదీ లోపు తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసింది. ఇంకోవైపు ఈ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికల్లో తమ సత్తా చాటాలని అటు అధికార పార్టీ కాంగ్రెస్.. ఇటు ప్రతిపక్షాలు బీజేపీ, బీఆర్ఎస్ ఎవరికి వారు.. ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకొని.. దూసుకు వెళ్తున్నాయి. ఆ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. రాష్ట్రవ్యాప్త పర్యటనకు శ్రీకారం చుట్టారు.*

## కేటీఆర్ గురించి సీఎం రమేశ్ చెప్పింది నిజమే: బండి సంజయ్

మొదటి పేజీ తరువాయి,

బీజేపీ ఎంపీ సీఎం రమేశ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వివాదంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రమేశ్ చేసిన వ్యాఖ్యలు నిజమేనని, సిరిసిల్ల టికెట్ రావడానికి సీఎం రమేశ్ కేటీఆర్‌కు ఆర్థికంగా సాయం చేశారని, దాని వల్లే కేటీఆర్ ఎమ్మెల్యే అయ్యారని బండి సంజయ్ అన్నారు. సీఎం రమేశ్ తో చర్చకు సిద్ధంగా ఉండాలని కేటీఆర్‌కు సవాల్ విసిరారు. కరీంనగర్‌లో చర్చకు వేదిక తానే ఏర్పాటు చేస్తానని, మధ్యవర్తిత్వం కూడా వహిస్తానని చెప్పారు. కేటీఆర్ వాడిన భాషను తీవ్రంగా తప్పుబట్టిన బండి సంజయ్, కేటీఆర్ భాషను మార్చుకోవాలని, లేదంటే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బీఆర్ఎస్‌ను "తండ్రి, కొడుకు, అల్లుడు" పార్టీగా అభివర్ణించిన బండి సంజయ్, బీఆర్ఎస్ అవినీతిలో కూరుకుపోయిందని, బీజేపీలో విలీనం అయ్యే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.కంచ గచ్చిబౌలి భూములు, ఓ రోడ్ కాంట్రాక్టు విషయంలో కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేయగా... సీఎం రమేశ్ అంతకు రెట్టింపు స్థాయిలో స్పందించడం తెలిసిందే. ఎన్నికల్లో కేసీఆర్ టికెట్ ఇవ్వకపోతే, కేటీఆర్ తన వద్దకు వచ్చి వాపోయాడని సీఎం రమేశ్ వెల్లడించారు. దాంతో తాను జోక్యం చేసుకుని కేటీఆర్ కు టికెట్ ఇప్పించానని సీఎం రమేశ్ సంచలన ఆరోపణలు చేశారు. ఇది నిజం కాదని కేటీఆర్ చెప్పగలరా? అని సవాల్ విసిరారు.

## థాయ్‌లాండ్, కంబోడియా మధ్య ఘర్షణలపై ట్రంప్ కీలక ప్రకటన

మొదటి పేజీ తరువాయి,

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన మధ్యవర్తిత్వంతోనే పాక్, భారత్ మధ్య కాల్పులు నిలిచాయని పదేపదే చెప్పిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన మరోసారి శాంతి దూతగా మారారు. థాయ్‌లాండ్, కంబోడియా మధ్య గత మూడు రోజులుగా జరుగుతున్న ఘర్షణలకు త్వరలోనే ముగింపు పడనుందని ట్రంప్ ప్రకటించారు. ఇరు దేశాలు తక్షణ కాల్పుల విరమణ చర్చలకు అంగీకరించాయన్నారు. ప్రస్తుతం కంబోడియా పర్యటనలో ఉన్న ఆయన ఇరు దేశాధినేతలతో ప్రత్యేకంగా మాట్లాడినట్లు తెలిపారు. ఘర్షణలు ఇలాగే కొనసాగితే అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు ప్రమాదంలో పడతాయని ఇద్దరినీ హెచ్చరించానని తన సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్ వేదికగా ప్రకటించారు. దాంతో రెండు దేశాలు దారికి వచ్చాయని తెలిపారు. దెబ్బకు దిగొచ్చి శాంతి చర్చలకు అంగీకరించాయని తన పోస్టులో పేర్కొన్నారు. థాయ్‌లాండ్, కంబోడియా మధ్య ఘర్షణలు.. 32 మంది మృతి

కాగా, థాయ్‌లాండ్, కంబోడియా మధ్య ఘర్షణలు శనివారం మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈ ఘర్షణల్లో మృతుల సంఖ్య 32కి చేరుకుంది. 1,30,000 మందికి పైగా నిరాశ్రయులయ్యారు. ఐక్యరాజ్యసమితికి చెందిన భద్రతా మండలి శుక్రవారం న్యూయార్క్‌లో రహస్యంగా అత్యవసర సమావేశం నిర్వహించి థాయ్-కంబోడియా తాజా ఘర్షణలపై చర్చలు జరిపింది. కాగా, ఘర్షణ పడుతున్న రెండు దేశాలతో పాటు 10 ఆగ్నేయాసియా దేశాలతో కూడిన ప్రాంతీయ సంఘం ఆసియన్‌కి సారథ్యం వహిస్తున్న మలేషియా కాల్పుల విరమణ జరపాలని ఇరు దేశాలకు పిలుపునిచ్చింది.

## ఆపరేషన్ సిందూర్‌లో మేడిన్ ఇండియా ఆయుధాలు సత్తా చాటాయి: ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి,

ఆపరేషన్ సిందూర్‌లో మేడిన్ ఇండియా ఆయుధాలు సత్తా చాటాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. తమిళనాడులోని తుత్తుకుడిలో నిన్న పలు ప్రాజెక్టులను ప్రారంభించిన సందర్భంగా జరిగిన సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, ఇప్పుడు భారత ప్రభుత్వం 'మేక్ ఇన్ ఇండియా' మరియు 'మిషన్ మాన్యుఫ్యాక్చరింగ్'పై గట్టి దృష్టి పెట్టిందని అన్నారు.ఇటీవల 'ఆపరేషన్ సిందూర్'లో మేక్ ఇన్ ఇండియా శక్తిని ప్రజలు ప్రత్యక్షంగా చూశారని ఆయన అన్నారు. భారత్‌లో తయారైన ఆయుధాలు ఉగ్రవాదుల స్థావరాలను నేలమట్టం చేయడంలో కీలక పాత్ర పోషించాయని వివరించారు. ఇప్పటికీ భారత్‌లో తయారైన ఆయుధాలు ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే నాయకులను రాత్రంతా నిద్రపోనివ్వకుండా చేస్తున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## భారీ వర్షాల నేపద్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: పోలీస్ కమిషనర్ వెల్లడి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో వర్షాలు పడుతున్న నేపద్యంలో నీటి నిల్వలు లోతట్టు ప్రాంతాలలో వరద ముప్పు ఏర్పడే అవకాశంఉంటుందని తెలిపారు. వర్షాలవల్ల చెరువుల క్రింది భాగంలో మత్తడి పోస్తున్నందున ప్రజలు ముందుజాగ్రత్తగా అటువైపు వెళ్లకుండా దూరంగా ఉండాలని సూచించారు. అందువల్ల ప్రజలు ముందు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అత్యవసరమయితే తప్ప బయటకు వెళ్ళకుండా ఉండాలని తెలిపారు. వర్షాలకు విద్యుత్ తీగలు తెగినచోట దూరంగా ఉండాలని సూచించారు. తమ పిల్లలను ఒంటరిగా, స్నేహితులతో ఈతకు పంపవద్దని, పిల్లల గురించి తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సిపి సూచించారు. పిల్లలను కంటికి రెప్పలా చూసుకోవలసిన భాద్యత తల్లిదండ్రులపైనే ఉందని, ఏదైనా ప్రమాదం జరగకముందు జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యమని అన్నారు. స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపవద్దని, పిల్లలకు నీటి లోతు తెలవనందున అందులోకి జారీ చనిపోవడం జరుగుతుందని అన్నారు. రోడ్డు పై చెట్లు విరిగి పడిపోవడం జరుగుతుందని, ప్రతీ ఒక్కరు వేళ్లే మార్గాంలో అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా, ద్విచక్ర వాహనాదారులు తప్పకుండా హెల్మేటు దరించాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా వారు తమ పరిధిలోని సంబందిత పోలీస్ వారికి లేదా డయల్ 100కు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజల కోసం నిర్విరామంగా కృషి చేయడానికి పోలీస్ సిబ్బంది ఎల్లవేళల సిద్దంగా ఉందని ప్రజలు ప్రమాదాల బారినపడకుండా పోలీసుల సూచనల పాటించాలని సూచించారు.

# కాప్రా డివిజన్లో దశాబ్దాల డ్రైనేజి సమస్య తీరనుంది- స్వర్ణ రాజ్ శివమణి



**-రూ.1.20 కోట్ల నిధులతోబాక్స్ డ్రైనేజీ పనుల ప్రారంభం..**

**-అభివృద్ధిలో దూసుకెళ్తున్న కాప్రా డివిజన్..**

అక్షర విజేత, కాప్రా:
మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి కాప్రా -ఎల్లారెడ్డీగూడ ప్రధాన రహదారిలోని దాబాగార్డెన్స్ నాలా వద్ద బాక్స్ డ్రెయిన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ - ఎల్లారెడ్డి గూడ సాయిబాబా ఆలయం,ఎల్లారెడ్డిగూడ, పరిసర కాలనీల డ్రైనేజి సమస్యలు బాక్స్ డ్రెయిన్ పనుల ద్వారా తీరనుందని తెలిపారు. ఎల్లారెడ్డిగూడ వాసులు ఏళ్ల తరబడి సతమాతమౌతున్న డ్రైనేజి సమస్యను తన దృష్టికి తీసుకొచ్చినా గత ప్రభుత్వాల అలసత్వంతో సమస్యతీరలేదని, తాను ఈ డ్రైనేజి సమస్యను ప్రతిష్టాత్మకంగా భావించి అధికారులపై వత్తిడి తీసుకొచ్చి ప్రతిపాదనలు తయారు చేయించి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డిని సంప్రదించగా రూ. 1.20కోట్ల నిధులు మంజూరుచేయించారన్నారు. ఈరోజు బాక్స్ డ్రెయిన్ నిర్మాణం పనుల ద్వారా ఎల్లారెడ్డి గూడా, డాబాగార్డెన్, షిరిడి నగర్ తదితర కాలనీల ప్రధాన సమస్య తీరనుందని, అలాగే త్రాగునీటీ సమస్యను కూడా త్వరలో తీర్చునున్నామని ఎల్లారెడ్డి గూడా వాసులకు హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం కంటే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం డివిజన్ అభివృద్ధికై సమతుల్యంగా నిధులు మంజూరు చేస్తూ ప్రోత్సహిస్తుండంతో డివిజన్లో ప్రతీనెల దాదాపు రూ.2కోట్ల పనులు చేపడుతున్నామని, ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి, డివిజన్ అభివృద్ధికి వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్న ఉప్పల్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డికు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఎల్లారెడ్డి గూడా పరిసర కాలనీల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదములు తెలిపారు.కాప్రా డివిజన్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు మాట్లాడుతూ- గ్రామ పంచాయతీ-మునిసిపల్ కాలం నాటి నుండి ఎల్లారెడ్డి గూడా వాసులము ఓపెన్ డ్రైనేజి సమస్యతో అవస్తలు పడ్డామని, ప్రభుత్వాలు-నాయకులు మారినా తమ సమస్య తీరలేదని, కాలక్రమేణా ఎల్లారెడ్డిగూడ చుట్టూ జనావాసాలు, కాలనీలు విస్తరించి జనసంఖ్య పెరగడంతో ఈ సమస్య ఝటిలమై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని తెలిపారు. తాము దాదాపు మూడున్నర దశబ్దాల డ్రైనేజి సమస్యను కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి దృష్టికి తీసుకెళ్లి, వారి సహకారంతో ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ని సంప్రదించగా రూ. 1.20కోట్ల నిధులు మంజూరు చేయించి ఈరోజు బాక్స్ డ్రెయిన్ పనులను ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి గూడా వాసుల తరపున మందుముల పరమేశ్వర్ రెడ్డికి మరియు కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి కు ధన్యవాదములు తెలిపారు. తన పిలుపు మేరకు కార్యక్రమంలో పాల్గొన్న వివిధ కాలనీల ప్రతినిధులకు, డివిజన్ కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఇంజనీర్ బాలకృష్ణ , అసిస్టెంట్ ఇంజనీర్ సూరజ్ మరియు సిబ్బంది, మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ , ఏఎంసి డైరెక్టర్ పూర్ణయాదవ్ , ఏఎంసి మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు పి పవన్ కుమార్, మల్లారెడ్డి,రాకేష్ యాదవ్, శ్రీధర్ రెడ్డి, సత్తి రెడ్డి, జ్ఞానేశ్వర్ గౌడ్, ప్రకాష్, సత్యం ,శ్రీకాంత్ గౌడ్, జి సత్యనారాయణ, టి శ్రీహరి, రిజ్వాన్ ఖాన్, సాయి యాదవ్, వినోద్,ఆకులసంతోష్,నాగరాజుయాదవ్,సోంనాథ్,మూర్తుజా,మనోజ్, ప్రదీప్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ లు కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉండాలి

**ప్రజా పాలనలో అర్హులందరికీ రేషన్ కార్డులు**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలందరూ కాంగ్రెస్ వైపే ఉండాలి**

**కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంగళి శేఖర్**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
బీసీలందరూ కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉండాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంగళి శేఖర్ అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంగళి శేఖర్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా బీసీలకు 42 శాతం రాజకీయ, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు కల్పించినందుకు బీసీలందరూ కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉండాలని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నెరవేర్చుకున్నారని, బీసీల హృదయాల్లో చిరస్థాయిగా వారి స్థానం ఉంటుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలందరూ మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఘన విజయం అందించాలని అన్నారు. 32 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లనీ 23 శాతానికి తగ్గించి బీసీల నడ్డి విరిచిన బిఆర్ఎస్ పార్టీని పాతాళంలోకి తొక్కాలని, బిజెపి పార్టీ బీసీలను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా చూసి కేంద్రంలో గద్దెనెక్కి బీసీల పై కపట ప్రేమ చూపిస్తుందని అన్నారు .దమ్ముంటే దేశవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్లను అమలు చేసి చూపించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో అర్హులైన పేదలకు రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేరని, ప్రస్తుతమున్న ప్రజా పాలన లో అర్హులందరికీ రేషన్ కార్డులు అందిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం ఆలోచించే పార్టీ అని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు.వికారాబాద్ ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం చాలా కృషి చేస్తున్నారని అన్నారు.

# ఈనెల 29న ఖమ్మంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుని పర్యటన

**- పర్యటనను విజయవంతం చేయండి**

**- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి పిలుపు.**



అక్షర విజేత ఖమ్మం:ఐ-
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజురామచంద్ర రావు ఈనెల 29వ తేదీన ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారనీ ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తెలియజేశారు. ఆదివారం నాడు జిల్లా పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు పర్యటన వివరాలు వెల్లడించారు. ఇందులో భాగంగా 29 న ఉదయం 8 గంటలకు జిల్లా సరిహద్దులోని నాయకన్ గూడెం టోల్ ప్లాజా వద్ద వారికి జిల్లా భాజాపా శ్రేణులు స్వాగతం పలుకుతారు. అక్కడనుండి కూసుమంచిలోని శివాలయం కు 9 గంటలకు చేరుకొని పూజా కార్యక్రమం లో పాల్గొంటారు. ఖమ్మం నగరంలోని కాల్వొడ్డు నుండి 10 గంటలకు నిర్వహించే బైక్ ర్యాలీ లో పాల్గొంటారు. అనంతరం ఖమ్మం నగరంలోని సప్తపది ఫంక్షన్ హాల్ లో 11 గంటలకు నిర్వహించే పబ్లిక్ మీటింగ్లో వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు నగరంలోని సూర్య తేజ హోటల్లో మేధావులతో నిర్వహించే సమావేశంలో పాల్గొంటారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు నెల్లూరి కోటేశ్వరరావు పిలుపునిచ్చారు.

# ఫీజులపై నియంత్రణ పాటించని విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి - రవి రాజ్ రాథోడ్




అక్షర విజేత, కాప్రా
మేడ్చల్ జిల్లా కాప్రా మండలం లోని రవిరాజ్ రాథోడ్ మాట్లాడుతూ ఇటీవల ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల పెరుగుదల సామాన్య ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండానే లక్షల్లో ఫీజులు పెంచుతూ విద్యార్థులపై ఆర్థిక భారం మోపుతున్నాయని ఆయన పేర్కొన్నారు.ఒక మధ్యతరగతి కుటుంబానికి ఒక్క విద్యార్థి ఏడాది చదువుకోసం లక్షల్లో ఖర్చవుతుంది. పుస్తకాలు, యూనిఫార్ములు, బ్యాగులు, కంప్యూటర్ కోర్సులు అన్నీ తమ దగ్గరే కొనాలని పాఠశాలలు, కాలేజీలు బలవంతం చేస్తున్నాయి. ఇది విద్యని వాణిజ్యంగా మార్చినట్లే, అని రవిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు.విద్యా హక్కు చట్టం ఉన్నా కూడా కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రజలనుఆర్థికంగాదోచుకుంటున్నాయని ఆయన విమర్శించారు. విద్యను అందరికీ అందుబాటులోకి తేవాలంటే ప్రభుత్వం తక్షణమే రంగంలోకి దిగి, ఫీజులపై కఠినమైన నియంత్రణ నిబంధనలు తీసుకురావాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర విద్యా శాఖ ఈ అంశాన్ని అత్యంత ప్రాముఖ్యతతో పరిశీలించి, విద్యార్థుల భవిష్యత్తును కాపాడే చర్యలు తీసుకోవాలని రవిరాజ్ రాథోడ్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# ఏడాది క్రితం అదృశ్యం నేడు ప్రత్యక్షం



**- ఇతర దేశానికి వెళ్లిన వ్యక్తిని ఇండియాకు రప్పించిన వైనం**

**- ఆచూకీ కోసం పోలీసుల ఆరు నెలల కష్టం**

**- ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి అడ్రస్ కనుక్కున్న ఎస్ఐ చలికంటి నరేష్**

అక్షర విజేత గరిడేపల్లి
ఏడాది క్రితం అదృశ్యమైన వ్యక్తిని ఆరు నెలల పాటు కష్టపడి గరిడేపల్లి ఎస్సై ఆధ్వర్యంలో పోలీసు బృందం సంబంధిత వ్యక్తి ఆచూకీ ని తెలుసుకొని కుటుంబ సభ్యులకు ఆదివారం అప్పచెప్పారు. గరిడేపల్లి మండలం కుతుబ్ షా పురం గ్రామానికి చెందిన షేక్ జాన్ సైదులు కోదాడలో నివాసం అంటూ లారీ డ్రైవర్ గా పనిచేస్తున్నారు. ఏడాది క్రితం భార్య అత్తమామలతో గొడవ జరిగి భార్యని విభేదించి కుతుబ్ షా పురం గ్రామంలో ఉంటున్నారు. అక్కడ నుంచి లారీ డ్రైవర్ గా పనిచేస్తూ ఇతర రాష్ట్రాలకు సమీప దేశాల్లో వివిధ ప్రాంతాలకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో మరోసారి భార్య అత్తమామలతో గొడవ జరిగి ఎవరికి చెప్పకుండా లారీ లో లోడును దించేందుకు భూటాన్ దేశానికి వెళ్లి అతను అక్కడే ఉండిపోయి లారీని మరో డ్రైవర్తో పంపించాడు. తరచూ లారీ లోడ్లు తీసుకుని భూటాన్ పరిసర ప్రాంతాలకు వెళ్తుండడంతో అక్కడ వ్యక్తులతో పరిచయమైంది. దీంతో వారి సహకారంతో అక్కడ మొక్కజొన్న ఫ్యాక్టరీలో పనిచేస్తూ జీవనం సాగించాడు. భర్త కనిపించకపోవడంతో భార్య ఆస్మా గరిడేపల్లి పోలీస్ స్టేషన్లో ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో ఫిర్యాదు చేసింది. పోలీసులు షేక్ జాన్ సైదులు పై మిస్సింగ్ కేస్ నమోదు చేశారు. ఇక అక్కడి నుంచి జాన్ సైదులు సమాచారం కోసం గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ పోలీస్ సిబ్బందితో కలిసి ఆరు నెలలుగా కష్టపడ్డారు. సదరు జాన్ సైదులు నెలకు ఒక సిమ్ మారుస్తుండటం, భూటాన్ దేశంలో సెల్ పనిచేయకపోవడంతో ఆచూకీ కనుగొనడం కష్టతరంగా మారింది. ఈ నేపథ్యంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా గరిడేపల్లి ఎస్సై చాకచక్యంగా జాన్ సైదులు ను ఇండియాకు రప్పించారు. గత 20 రోజుల క్రితం జాన్ సైదులు హైదరాబాద్ కు చేరిన విషయం గుర్తించిన ఎస్సై నరేష్ అతని కదలికలపై ప్రత్యేక నిగా పెట్టారు. ఇక హైదరాబాదులో అతని ఆచూకీ కోసం తమ సిబ్బందితో గాలించి ఎట్టకేలకు పట్టుకుని గరిడేపల్లి పోలీస్ స్టేషన్ కి తీసుకొచ్చారు. జాన్ సైదులు కుటుంబ సభ్యులు, భార్య ఆస్మా, సోదరులు ఎస్.కె జానీ బాబాను పిలిపించి వారికి అప్పగించారు. ఎస్ఐ చలి కంటి నరేష్ తో పాటు గరిడేపల్లి పోలీస్ సిబ్బంది నగేష్, విష్ణు, వెంకటేశ్వర్లు నీ కేసులో కీలక పాత్ర పోషించారు.

# ఫౌల్ట్రీ రైతులకు అండగా ఉండి కాంగ్రెస్ ప్రభుత్వం

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
ఫౌల్ట్రీ రైతులకు అండగా ఉండి వారి సమస్యలను వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట ఔటర్ రింగ్ రోడ్ వద్ద తెలంగాణ ఫౌల్ట్రీ ఫెడరేషన్ వారి నూతన భవనాన్ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ఫౌల్ట్రీ రైతుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, ఫెడరేషన్ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి భాస్కర రావు, జక్క సంజీవ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత

జనరల్ న్యూస్

సోమవారం
28-07-2025



## పోచమ్మ తల్లిని దర్శించుకున్న రజితపరమేశ్వర్ రెడ్డి దంపతులు

**-ఆలయ కమిటీతో కలిసి ప్రత్యేక పూజలు..**



అక్షర విజేత,ఉప్పల్:

మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలం ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి దంపతులు బోనాలను పురస్కరించుకొని పోచమ్మతల్లినిదర్శించుకున్నారు. ఉప్పల్ నల్ల చెరువు సమీపంలోని పోచమ్మ, నల్ల పోచమ్మ దేవాలయాలలో ఆలయ కమిటీ ప్రతి నిధులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఇప్పటికే రజితపరమేశ్వర్ రెడ్డి ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తుగా అన్ని రకాల ఏర్పాట్లను చేయించిన విషయం తెలిసిందే. అయితే ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి అనేక విధాల అభివృద్ధి పనులు చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోజు విరామం లేకుండా డివిజన్ పరిసర ప్రాంతాలలో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

## నగరంలోని పలు కాలనీలలో పర్యటించిన కాంగ్రెస్ నాయకులు

**-సమస్యలపై ఆరా తీసిన ముప్పు శ్రీనివాసరెడ్డి బండారిమల్లేష్ యాదవ్..**




అక్షరజేత,కీసర నాగారం:

మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని అనేక కాలనీలలో పర్యటించిన ముప్పు శ్రీనివాసరెడ్డి కాలేజీలో సమస్యలపై ఆరా తీయడం జరిగింది. అదేవిధంగా టీపీఎస్ కృష్ణానగర్ అసోసియేషన్ సభ్యుల మరియు హెవెన్ డౌన్ కాలనీ అసోసియేషన్ సభ్యుల పిలుపు మేరకు రెండు కాలనీలు సందర్శించి కాలనీలలో ఉన్న సమస్యలపై చర్చించిన నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి మరియు మాజీ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్ .ఈ కార్యక్రమంలో గోధుమ కుంట ఎక్స్ ఎంపీటీసీ కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగేటి పర్వత రెడ్డి , గోధుమగుంట మాజీ వార్డు సభ్యులు చీర శేఖర్ , టీవీఎస్ కృష్ణ నగర్ కాలనీ అధ్యక్షులు సంతోష్ రెడ్డి , హెవెన్ డౌన్ కాలనీ అధ్యక్షులు బండారి రమేష్ , ఈరయ్య , రెండు కాలనీలా అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

## వైద్య సేవకు మించిన సేవ లేదు

**వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

సమాజంలో వైద్య సేవలు ఎంతో గొప్పవని ఆపత్కాలంలో వైద్య సేవలు అందించే వైద్యులు భగవంతునితో సమానమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.వనపర్తి పట్టణంలో పాతబస్టాండ్ ఎదురుగా వైద్యుడు వివేక్ నూతనంగా ఏర్పాటు చేసిన గ్యాస్ట్రోలివర్, ఎండోస్కోపీ, వైద్యశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ వైద్యశాలలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన సూచించారు. వైద్యాన్ని వ్యాపారంగా మార్చకూడదని బాధితులకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్లచందర్, పట్టణ పట్టణ ప్రముక వైద్యులు పగిడాల శ్రీనివాస్ ,మాజీ కౌన్సిలర్లు, సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలుపై మంత్రుల సమీక్ష

అక్షర విజేత పాల్వంచ:-

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పురోగతిపై పాల్వంచలోని ఐడిఓసిలో ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇన్‌చార్జి మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎంపీలు పోరిక బలరాం నాయక్, రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర మోహన్, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఉభయ జిల్లాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమీక్షలో జిల్లాలో కురుస్తున్న వర్షాలు, ముంపు సమస్యలు, సీజనల్ వ్యాధులు, రైతులకు ఎరువుల లభ్యత, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, అభివృద్ధి పనుల పురోగతి, రేషన్ కార్డుల పంపిణీ, సంక్షేమ పథకాల అమలుపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి





మాట్లాడుతూ...గతేడాది మాదిరిగా ముంపు పరిస్థితులు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ముంపు ప్రాంతాల్లో తాత్కాలిక నివాస శిబిరాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలు పునరుద్ధరణకు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. - సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, ఔషధాలు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. - ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, ఇసుక సరఫరాలో ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. - అభివృద్ధి పనులు నాణ్యతతో, నిర్దేశిత గడువుల్లో పూర్తి చేయాలన్నారు. - రైతులకు ఎరువుల కొరత లేకుండా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలన్నారు. - సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రజల జీవితాల్లో ప్రత్యక్షంగా ప్రభావం చూపేలా ఉండాలని, అధికారులు ఫీల్డ్‌లో ఉండి ప్రజల సమస్యలు గుర్తించి తక్షణ స్పందన కనబర్చాలని తెలిపారు. - అభివృద్ధి అనేది కంటికి కనిపించే ఫలితంగా ఉండేలా పనులు జరగాలన్నారు. ప్రతి కుటుంబం భద్రతగా, అభివృద్ధిగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వ ప్రయత్నం కొనసాగుతోందన్నారు.

# యదేచ్ఛగా మద్యం సిట్టింగుల కమిషన్ల మత్తులో అధికార యంత్రాంగం

**మహిళల అభ్యంతరాలు అధికారులకు పట్టవా.**

**స్వతంత్ర యువ నాయకుడు దయానంద్ ముదిరాజ్.**

వనపర్తి జిల్లా కేంద్రంలో యదేచ్ఛగా మద్యం సిట్టింగులు నిర్వహిస్తున్నారని.పలు కాలనీ లలో మహిళల ఇబ్బందులు పడుతూ మద్యం సిట్టింగ్ లపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న మహిళలు. అధికారులు కమిషనర్లకు కక్కుర్తి పడి జిల్లా కేంద్రంలో మద్యం సిట్టింగ్ కేంద్రాలు యధావిధిగా నడుస్తున్నాయని అధికారులు ప్రజాప్రతినిధులు ఏంచేస్తున్నారని ప్రశ్నించారు వనపర్తి స్వతంత్ర యువ నాయకుడు దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా లో నియోజకవర్గంలో విచ్చలవిడిగా మద్యం సిట్టింగ్లు మద్య%శీ% ప్రియులకు అడ్డాగా మారింది..ప్రజల ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు మహిళలు.రాష్ట్ర ప్రభుత్వం మద్యం ధరలను పెంచడం తో ఇంట్లో కి వచ్చే ఐదు పది రూపాయలు కూడా రావట్లేదు.కాలనీ లలో డబ్బా లలో మొదలుకుని హొటల్ వెనుక మద్యం సిండికేట్లా మరియు సిట్టింగ్స్ వేస్తున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు.మద్యం మత్తులో మతి స్థిమితం కోల్పోతున్న యువత.

ప్రశ్నించిన వారిపై దాడులకు కూడా వెనుకాడటం లేదు.

అధికారుల సమర్థత తో చేసేది ఏమిలేక విస్తు పోతున్న ప్రజలు.

భారీ స్థాయిలో వివాదాలు మద్యం మత్తులోనే .ఈ మధ్యకాలంలో నకిలీ మద్యం కూడా అందుబాటులో ఉందంటూ పుకార్లు.వీటి వాస్తవికత పై ప్రభుత్వం , అధికారులు స్పందించాలి.నేటి ప్రజా ప్రభుత్వం లో అధికారులను అడిగే వారు లేక ఇష్టారాజ్యం గా వ్యవహరిస్తున్నారని తెలుస్తుంది.గాడి తప్పుతున్న అడ్మినిస్ట్రేషన్ నాయకులు ఉన్నత అధికారులు అప్రమత్తంగా లేకపోతే ప్రజల తో ప్రశ్న తప్పదు.మద్యం మత్తులో చితికి పోతున్న జీవితాలు ఎన్నో వాటికి సమాధానం ఎవరు చెప్పాలి?.

మద్యపాన నిషేధాన్ని కి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేంటి? ప్రశ్నించారు.మద్యం



దుకాణాలు కాదు ఉచిత కౌన్సిలింగ్ సెంటర్స్ ఏర్పాటు చెయ్యాలి.స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గ్రామ పంచాయతీ మరియు పలు వార్డులలో యువతకు కౌన్సిలింగ్ కార్యక్రమం చెప్పాలి.ప్రతి బిడ్డ భవిష్యత్తు కి ప్రభుత్వ%శీ% బాధ్యత వహిస్తుందనీ తెలిపారు.

## అంగరంగ వైభవంగా నాభిశిల (బొడ్రాయి) మూడవ వార్షికోత్సవం, బోనాలు.

**ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలో నాభిశిల (బొడ్రాయి) 3వ వార్షికోత్సవం, బోనాలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరైయ్యారు. గ్రామంలో గ్రామ పంచాయతీ ముందు కొలువైన సీతల దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాయపోల్ గ్రామంలో గత మూడు సంవత్సరాలనుండి నాభిశిల (బొడ్రాయి) పండుగను నిర్వహిస్తున్నారు. ఈ పండుగ సందర్బంగా గ్రామంలోకి వివిధ గ్రామాల నుంచి బంధువులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సీతల దేవి అమ్మవారికి, మైసమ్మ, పోచమ్మ అమ్మవార్ల బోనాలను మహిళలు ఎంతో చక్కగా ముస్తాబు చేసి, సంప్రదాయ దుస్తులు ధరించి డప్పు దరువులతో అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, రాష్ట్ర సేవాదళ్ ఉపాధ్యక్షుడు మంకాల దాసు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోదాల శ్రీనివాస్ రెడ్డి, పిట్టల శేఖర్, మూర్తి జంగారెడ్డి, రాములు, ప్రభాకర్ రెడ్డి, రాసురి శ్రీశైలం, బియ్య శివశంకర్, ఆర్కె ప్రవీణ్,





దోర్నాల శేఖర్, సికిందర్ రెడ్డి, టోనీ, శ్యామ్లాల్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత

# ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి

**- ఆర్యవైశ్య పట్టణ సంఘ, అనుబంధ సంఘాల విజయోత్సవ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం**

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ ఆర్యవైశ్య పట్టణ సంఘం, అనుబంధ సంఘాల విజయోత్సవ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం నగరంలోని శ్రీరామ గార్డెన్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ గుప్తాను ఆర్యవైశ్య పెద్దలు, అధ్యక్ష, కార్యదర్శులు సంఘ ప్రతినిధులు కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ 1944లో స్థాపించిన ఆర్యవైశ్య సంఘానికి ఒక ఘనమైన చరిత్ర ఉందన్నారు. ఆర్య వైశ్యులు అంటేనే సమాజంలో సేవకు మారు పేరుగా అన్నదాన కార్యక్రమాల నుండి విద్య, వైద్యం, ఆధ్యాత్మికంగా అన్ని రంగాలలో సేవలందించడంలో ముందుంటారన్నారు. సంపద సృష్టించడంలోకూడా ముందుంటూ 80 శాతం పన్నులను ప్రభుత్వలకు చెల్లిస్తున్నారని, ప్రభుత్వాలు ఇచ్చే ఉచిత పథకాల్లో కూడా మన సేవ ఉన్నందుకు గర్వాంగా ఉందన్నారు. అన్ని రంగాలలో ముందున్న మనం ఒక రాజకీయ రంగంలో వెనుకపడిపోతున్నాం. అని




రాజకీయంగా కూడా ఆర్యవైశ్యులు ఎదగాలి ప్రభుత్వ ఏర్పాటులో మనం కీలక పాత్ర పోషించాలని అన్నారు. స్వాతంత్రం వచ్చి 76 ఏళ్ళు అయినా అగ్రవర్ణాల పేదల అభివృద్ధి గురించి ఏ నాయకుడు ఆలోచించలేదని బిజెపి మోదీ అధికారంలోకి వచ్చాక అగ్రవర్ణంలో ఉన్న పేదల గురించి ఆలోచించి ఇడబ్లుఎస్ రిజర్వేషన్ 10 శాతం కల్పించిన ఘనత మోదీకే, బిజెపి పార్టీకి దక్కుతుందని అన్నారు. ఆర్యవైశ్య పట్టణ సంఘం దాని అనుబంధ సంఘాల ఎన్నికల్లో ధర్మం గెలిసింది అనడానికి ఎటువంటి సందేహం లేదన్నారు. ధర్మాన్ని నిలబెట్టుటకు ఆనాడు కురుక్షేత్ర యుద్ధం జరిగితే. ఈనాడు ప్రజాస్వామ్యంలో ప్రజల చేత, ప్రజల కొరకు జరిగిన ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో ధర్మం నిలపడి గెలిచింది అనేది వాస్తవం అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన ఈ ఆర్యవైశ్య పట్టణ సంఘ ఎన్నికల గురించి కొంత మంది ఎక్కువ ఆలోచిస్తున్నారు ఆలా అలోచించి చివరికి నవ్వులపాలు కావద్దని విజ్ఞప్తి చేసారు. ఓటమిని అంగీకరించడం కూడా విజయానికి తొలిమెట్టు అవుతుందని దానికి తనే నిదర్శనం అని తెలియజేసారు. నూతనంగా గెలిసిన వారందరిని అభినందిస్తూ ఈ గెలుపుతో తమ బాధ్యత మరింత పెరిగిందనే విషయం నూతన అధ్యక్ష, కార్యవర్గం గుర్తుపెట్టుకోవాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో సంఘ అభివృద్ధిలో కృషి చేయాలనీ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా, మాజీ మున్సిపల్ చైర్మన్ ముక్క దేవేందర్ గుప్తా, ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్షులు ధన్ పాల్ శ్రీనివాస్ గుప్తా, ప్రధానకార్యదర్శి ఇల్లేందుల ప్రభాకర్, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కీసర గుట్టలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:
మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గంలోని కీసర మండల కేంద్రంలో ఉన్న కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని, రాష్ట్ర ప్రజల క్షేమం, శాంతి, అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలయ అధికారులు పూర్ణకుంభంతో మల్లారెడ్డికి స్వాగతం పలికారు. పూజ కార్యక్రమం అనంతరం భక్తులతో ఎమ్మెల్యే కాసేపు ముచ్చటించారు.



# డిఈఓలు మారిన విద్యా శాఖలో అవినీతి తగ్గదా

**- విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు షోకాస్ నోటీసు జారీ**

**- డిఇఓ ఆదేశాలు బేఖాతరు**




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : జిల్లా విద్యాశాఖలోని సిబ్బంది ఒక్కొక్కరు సుమారుగా 8 సంవత్సరాల నుండి ఒకే సెక్షన్ లో పాతుకు పోయారు. ఆదాయంతో కూడిన సెక్షన్లో ఉండటం వల్ల సెక్షన్ల మార్పుకి ససేమిరా అంటూ పైరవీలు చేస్తూ సెక్షన్లను వదలడం లేదు. ఉన్నత అధికారులను సైతం మేనేజ్ చేసుకుంటూ అలాగే కొనసాగుతున్నారు. గత కొన్ని సంవత్సరాలు నుండి విద్యా శాఖలో అవినీతి జరుగుతుందని వార్తలు వచ్చిన సిబ్బంది పైన ఎలాంటి చర్యలు ఉండవు. ఏ పని కావాలన్నా చేతులు తడుపుతేనే పని జరుగుతుందని లోకం కోడై కూస్తున్నది. ఆర్టిఐ దరఖాస్తు ద్వారా విద్యాశాఖ సిబ్బందిపై ఒకే సెక్షన్ లో ఎక్కువ కాలం పని చేయడానికి కారణం, మార్చకపోవడానికి కారణం అడుగుతూ ఫిర్యాదు వచ్చినది. కానీ ఆ ఫిర్యాదును పట్టించుకోని అధికారులు, నిన్న మొన్నటివరకు అబ్రాడ్ వెళ్లడానికి ఎన్ఓసి కావాలంటే ఉపాధ్యాయుల నుండి డబ్బులు తీసుకున్నారు. ప్రైవేటు పాఠశాలల అనుమతులకు అలాగే ఎయిడెడ్ పాఠశాలల సిబ్బంది ఇంక్రిమెంట్లు జీతాలు కావాలంటే చేతులు తడపాల్సిందేనా? ప్రస్తుతం విద్యాశాఖలో అటెండర్ గా కారుణ్య నియామకం చేసినందుకు సదరు వ్యక్తుల నుండి సిబ్బంది డబ్బులు వసూలు చేశారని ఆధారాలతో సహా ఆరోపణలు ఉన్నాయి. విద్యాశాఖ సిబ్బందికి విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు షోకాస్ నోటీసు జారీ చేసిన డిఇఓ, కానీ సదరు సిబ్బంది డిఇఓ ఇచ్చిన షోకాస్ నోటీసును తీసుకోలేదు. అంతేగాక దానిపై కనీసం స్పందించలేదు. ఈ విధంగా సిబ్బంది తీరు ఉంటే ఉన్నత అధికారులు ఏం చేస్తున్నట్లు? విద్యాశాఖలోని సిబ్బందికి సూపరిండెంట్ గా పదోన్నతి లభించిన గతంలో అతను చేసిన సెక్షన్ ను వదలడం లేదు ఎందుకంటే అది ఆదాయంతో కూడిన సెక్షన్ ఉండటమే ముఖ్య కారణం. జూలై 2024లో బదిలీపై ఫులాంగ్ పాఠశాలకు వెళ్ళిన సిబ్బందికి మళ్లీ అదే రోజు డిప్యూటేషన్ కోరకు ఉత్తర్వులు ఇచ్చి డి.ఇ.ఓ కార్యాలయంలో అదే రోజు జాయిన్ చేయించుకున్న విద్యాశాఖ. ఇలా చేస్తే ప్రభుత్వ బదిలీలకు అర్థమేముంది? ఈవిధంగా ఈఎల్ (ఎర్నేడ్ లీవ్) రూపంలో విద్యాశాఖ ప్రభుత్వ ఖజానాకు భారీగానే గండి కొడుతుతోంది. మరోవైపు డైట్ నుండి డిఈఓ కార్యాలయానికి ఐదుగురు సిబ్బంది డిప్యూటేషన్ అవసరమా? ఒకవైపు సిబ్బంది లేక అస్తవ్యస్తమవుతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**విద్యాశాఖలో తప్పుడు తడకల ఉత్తర్వులు**

విద్యాశాఖ కార్యాలయం సిబ్బందికి జైనింగ్ అనుమతినిచ్చిన ఉత్తర్వులలో డిఈఓ కు బదులుగా డైట్ ప్రిన్సిపల్ పేరుతో కూడిన ఉత్తర్వులను సిద్ధం చేసిన సిబ్బంది. ఆ ఉత్తర్వులపై గుడ్డిగా సంతకం చేసిన విద్యాశాఖ అధికారి. ఉత్తర్వులు వెలువడే ముందు నలుగురు అధికారులు పరిశీలన అనంతరం ఉత్తర్వులు వస్తాయి. కానీ ఏ ఒక్క అధికారి ఆ ఉత్తర్వులను గమనించ లేదా? తప్పుగా ఉత్తర్వులు ఇచ్చినందుకు వారిపై చర్యలు ఉండవా? విద్యా శాఖలో పనిచేస్తున్న సిబ్బంది ఫిబ్రవరి మాసం జీతాల బిల్లును తప్పులతడకగా చేయడం వల్ల నేటి వరకు జీతం తీసుకోని సదరు సిబ్బంది. ఇంకో సిబ్బందికి మానసిక వేదనకు గురి చేయడంవల్ల చేతి నరాలు కోసుకున్న సిబ్బంది, ఆ విషయాన్ని నేటివరకు దాచిపెడుతున్న విద్యాశాఖ. చీమ కుట్టినంత పట్టింపు లేని విద్యా శాఖ అధికారులు. డీఈవోలు మారిన అవినీతి మాత్రం తగ్గడం లేదు అవినీతిపై ఉన్నత అధికారుల స్పందన కూడా కరువైనది.

**శభాష్ ఖజానా అధికారులు**

ఖజానా కార్యాలయ సిబ్బందిపై అవినీతి ఆరోపణలు చేస్తూ వార్తాపత్రికల ద్వారానే కాదు ఫిర్యాదుల రూపంలో కూడా అధికారుల దృష్టికి రాగానే దృష్టి సారించి ఖజానా అధికారులు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సిబ్బందిని ఆదాయంలేని సెక్షన్లకు మార్చి వేరే వారిని వారి స్థానంలో తీసుకోవడం జరిగింది. విద్యాశాఖలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సిబ్బందిని మార్చడానికి ఈవిధంగా సాధ్యపడదా? ఇప్పటికైనా జిల్లా పరిపాలన అధికారి, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులు విద్యాశాఖ పై దృష్టి సారించి ప్రక్షాళన చేయాలని ఉపాధ్యాయ వర్గం నుండి వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు.

# బోనాల సందర్భంగా పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే



అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:
శ్రావణ మాస బోనాల సందర్భంగా ఆదివారం కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ గణేష్ వార్డు 3 లోని దండు మారెమ్మ తల్లి, సీతల పోచమ్మ తల్లి, ముత్తు మరియమ్మ తల్లి, రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయాలు మరియు వార్డు 5 మహేంద్ర హిల్స్ లోని వనదుర్గా మాత, నల్ల పోచమ్మ తల్లి దేవాలయాల్లో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గన్ లైసెన్స్ రెన్యూవల్ సమస్యపై ఎమ్మెల్యే శ్రీ గణేష్‌కు వినతిపత్రం ఇచ్చిన ఎక్స్ సర్వీస్ మెన్స్

అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎక్స్ సర్వీస్ మెన్ (భూతపూర్వ సైనికులు) తమ గన్ లైసెన్స్‌లను రెన్యూవల్ చేసుకుని బ్యాంకులు, ఏటీఎంలలో సెక్యూరిటీ జాబ్స్ చేస్తూ జీవనోపాధి సాగిస్తున్నారు. అయితే ఇటీవల, లైసెన్స్ రెన్యూవల్‌కు పోలీస్ శాఖ నుండి అనుమతులు లభించకపోవడం వల్ల వారు ఆ ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో, సికింద్రాబాద్ పరిధిలోని ఎక్స్ సర్వీస్ మెన్ ప్రతినిధులు, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ని వారి నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. వారి సమస్యను పూర్తిగా పరిశీలించిన ఎమ్మెల్యే, ఈ అంశాన్ని తక్షణమే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.



# యువత స్వయం ఉపాధి పై దృష్టి సారించాలి

### వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి




అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

నిరుద్యోగ యువత ప్రభుత్వ పరమైన ఉద్యోగ కల్పన పై దృష్టి సారి స్తూనే స్వయం ఉపాధి రంగంలో రాణించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.ఆదివారం వనపర్తి పట్టణం కొత్త బస్టాండ్ వెనకాల బుసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కుమార్ ఏర్పాటు చేసుకున్న మేకప్ స్టూడియో, స్టోర్ రూంను ఆయన ప్రారంభించారు.కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ



అక్షర విజేత, మోర్తాడ్ : మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణా పనులకు ఆదివారం కమ్మర్పల్లి ఎఎంసి చైర్మన్ పాలెపు నరసయ్య, మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం పూర్తయితే ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆనంద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహిపాల్, రంజిత్, నవీన్, పాలెం కాంగ్రెస్ నాయకులు ఏనుగు మోహన్, బ్రహ్మనాయుడు రవిశంకర్, రాజన్న, నరేష్, గ్రామ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీలో చేరిన పలువురు

### బిజెపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయం నందు వికారాబాద్ టౌన్ లోని వివిధ కాలనీ వాసులు నరేంద్ర మోడీ 11సంవత్సరాల పాలనలో చేసిన అభివృద్ధి పనులు, దేశ రక్షణకు సమగ్రత, ఆర్థిక వ్యవస్థ వంటి పలు అభివృద్ధి పనులకు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీ కుటుంబంలో పనిచేయుటకు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వీరేశం, ఉ దయ్, ఆనంద్ కుమార్, నరేష్, యాదగిరి, నరేష్ కుమార్, సిద్ధి రాములు, నరసింహులు వీరు రామయ్య గూడా ముచ్చర్ల ప్రవీణ్ రెడ్డి చొరవ తో బిజెపి పార్టీలో చేరారు. భారతీయ జనతా పార్టీలో చేరిన వారికి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తూ శుభాకాంక్షలు పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు పార్టీ ఎదుగుదల కోసం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, రాఘవేందర్, ప్రవీణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో వరద పరిస్థితులలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

అక్షర విజేత కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.ప్రజలకు అందించాల్సిన సహాయక చర్యలు, సంక్షేమ పథకాలు, ఇతర అత్యవసర సదుపాయాల కల్పనపై ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంత్రి వాకాటి శ్రీహరి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.జిల్లా అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.గిరిజనులు సాగుచేస్తున్న ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లోకి ఫారెస్ట్, పోలీసు అధికారులు వెళ్లొద్దు.గిరిజన రైతులకు 12,600 కోట్లతో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం కింద సోలార్ పంపుసెట్లు, స్ప్రింక్లర్లు, డ్రిప్పు, ఉద్యాన పంటలు ఉ చితంగా అందజేస్తున్నాం.మహిళా సంఘాల ద్వారా చేప పిల్లల పెంపకానికి





ప్రణాళికలు సిద్ధం.యూరియా కొరత లేదు డిమాండ్‌కు తగ్గట్టు సరఫరా చేస్తున్నాం.ఇందిరమ్మ ఇళ్లకు ?22,500 కోట్లు %–% మొదటి దశలో 6.5 లక్షల ఇళ్లు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ %–% 85% గ్రామీణ కుటుంబాలకు లాభం. ఆరోగ్యశ్రీ పరిమితి ?10 లక్షలు ఇబ్బందులుంటే కలెక్టర్లను సంప్రదించండి.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ?6,880 కోట్లు ఆర్టీసీ కి చెల్లింపు.వన మహోత్సవంలో నాటిన మొక్కలపై పూర్తి వివరాలు సమర్పించండి ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు %–% 25 ఎకరాల్లో నిర్మాణం.అధికారులు అప్రమత్తంగా ఉండాలని, కంట్రోల్ రూమ్‌లు వర్షాకాలం ముగిసే వరకు కొనసాగించాలని, ప్రజల రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్. భద్రాచలం ఐటీడీఏ పీవో బి రాహుల్. తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి సత్తా చాటాలి

### – బహుజన అలయ్ బలయ్ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : దేశంలోనే మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న మన తెలంగాణ రాష్ట్రంలోనే 42 శాతం రిజర్వేషన్ అమలు మొదలు పెడుతున్నామని, స్థానిక ఎన్నికల్లో మనమందరం ఏకమై కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి సత్తా చాటాలని ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ కోరారు. ఆదివారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలో కళాభారతిలో నిర్వహించిన “బహుజన అలయ్ బలయ్” కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ భారత రాజ్యాంగ సంరక్షనే బహుజనుల పంతం అబ్ కీ బార్ చార్ సౌ పార్ అన్న బిజెపి అహంకారాన్ని రాహుల్ గాంధీ పాదయాత్ర ద్వారా అడ్డుకున్నామని అన్నారు. బీసీ ఎస్టి ఎస్సి మైనార్టీల మైన మనమందరం ఒక్కటై కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకుతెచ్చి మన రాజ్యాంగాన్ని కాపాడుకుందామని అన్నారు. రాజ్యాంగాన్ని రద్దుచేసి మనువాదాన్ని తీసుకు రావాలనుకుంటున్న కలలు కలలుగానే మిగిలిపోతాయని





అన్నారు. కంచె ఐలయ్య లాంటి మేధావులు ఈరోజు బయటకు వచ్చి రాహుల్ గాంధీ నాయకత్వాన్ని సమర్థిస్తున్నారని కోరుకుంటున్నారు. దేశంలోనే మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న మన తెలంగాణ రాష్ట్రంలోనే 42శాతం రిజర్వేషన్ అమలు మొదలు పెడుతున్నామని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో మనమందరం ఏకమై కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి సత్తా చాటండని ఆయన కోరారు. బహుజనులందరూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి మన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కామారెడ్డి పట్టణంలో నిర్వహిస్తున్న బహుజన అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ఎస్సీ బీసీ ఎస్టీ మైనార్టీల హక్కుల కోసం పోరాడిన మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే బాబాసాహెబ్ అంబేద్కర్ పెరియర్ రామస్వామి లాంటి మహానుభావుల ఆశయాలను కొనసాగిద్దామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బాబాసాహెబ్ అంబేద్కర్ సాధించి పెట్టిన హక్కులు రిజర్వేషన్లు నేడు ప్రమాదంలోకి నెట్టబడుతున్నాయని తెలిపారు. మన హక్కుల కోసం నిలబడి కొట్లాడవలిసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. విద్య రాజకీయ సాంఘిక ఆర్థిక అసమానతలు రూపుమాపేందుకు బీసీ ఎస్టి ఎస్సి మైనార్టీల మైన మనమందరం ఒక్కటై కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకుతెచ్చి మన రాజ్యాంగాన్ని కాపాడుకుందామని అన్నారు.

# శ్రావణమాసం ముత్యాలమ్మ అమ్మవారికి మొదటి బోనాలను అర్పించిన రజక సంఘం కులస్తులుు

అక్షర విజేత ఖమ్మం టౌన్:ు–

చర్చి కాంపౌండ్ ఉన్న ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారికి మొట్టమొదటి బోనాలను రజక సంఘం కులస్తులు సమర్పించారు . సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో తరాల నుండి శ్రావణమాసం లో మొదటి ఆదివారం మొట్టమొదటి బోనాలను రజక కులస్తులు అర్పించవలసిందిగా కొన్ని తరాలుగా వస్తుందని పేర్కొన్నారు . ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన 24 డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి దంపతులు, వన్ టౌన్ రజక సంఘం అధ్యక్షులు గోలి రామారావు , 25వ డివిజన్ రజక సంఘం మహిళా అధ్యక్షురాలు చింతల రేణుక 24 , 25 డివిజన్ ప్రజలు పాల్గొన్నారు .





# కాంగ్రెస్ హయాంలో సగరులకు ప్రత్యేక గుర్తింపు

## సగరుల అభివృద్ధికి ఎల్లవేళలా తోడ్పాటు
## వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి.

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.
సగరుల అభివృద్ధికి తాను ఎల్లవేళలా తోడ్పాటును అందిస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సగరుల జిల్లా కమిటీ ఎన్నికలలో నూతన ఎన్నికైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు ఏర్పాటు చేసిన సన్మాన సభ కార్యక్రమానికి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు.ముందుగా జిల్లా అధ్యక్షులు తిరుపతయ్య సాగర్ తో పాటు కమిటీ సభ్యులను వారు పుష్పగుచ్చాలతో శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వనపర్తి నియోజకవర్గం లో సగరులకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని జిల్లా గ్రంథాలయ అధ్యక్షునిగా గోవర్ధన సాగర్ నీ, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా చీర్ల చందర్ ని, పలువురు కౌన్సిలర్లను, నాయకులకు సముచిత స్థానాలు కల్పించి గౌరవిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.నాటి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో సగరులకు గౌరవం దక్కిందని, అలాగే నేడు తిరిగి ఆ గౌరవం సగరులందరూ పొందుతున్నారని ఎమ్మెల్యే అన్నారు.గడిచిన పదేళ్ల టిఆర్ఎస్ కాలంలో సగరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన పేర్కొన్నారు.రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రలో అన్ని కులాలకు సంబంధించిన ఇబ్బందులను నేరుగా చూశారని ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నేడు తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కులగనన ప్రాతిపదికన సగరులకు దక్కాల్సిన అన్ని రకాల పదవులు దక్కుతాయని ఆయన అన్నారు.వనపర్తి నియోజకవర్గం పరిధిలోని సగరుల సమస్యలను తాను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని, కమ్యూనిటీ హాల్ నిర్మాణంతోపాటు వనపర్తి మినీ ట్యాంక్ బండ్ నల్లచెరువు కట్టపై సగరుడి విగ్రహావిష్కరణ చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.మెడికల్ కళాశాల నిర్మాణంలో భూములు కోల్పోయిన ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాల అందిస్తామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల చైర్మన్ గోవర్ధన్ సాగర్ ,వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరవ సత్యం సాగర్, జిల్లా ప్రధాన



కార్యదర్శి గొబ్బూరి చంద్రయుడు సాగర్, జిల్లా కోశాధికారి గుంటి సత్యం సాగర్,రాష్ట్ర సగర సంగం గౌరవ అధ్యక్షులు ముత్యాల హరికృష్ణ సాగర్, రాష్ట్ర సగర సంగం ముఖ్య సలహాదారుడు ఆర్పి ఆంజనేయులు సాగర్, యాదాద్రి సగర సంగం అధ్యక్షులు కెపి రాములు సాగర్, యాదాద్రి సంఘం గౌరవ అధ్యక్షులు బంగారు నరసింహ సాగర్, సగర సంగం మాజీ కార్పొరేటర్ దేవరకద్ర బాలన్న సాగర్, రాష్ట్ర సగర సంగం ఉపాధ్యక్షులు చిలుక సత్యం సాగర్, యాదాద్రి సంఘం ఉపాధ్యక్షులు పల్లె సత్యనారాయణ, రాష్ట్ర సగర సంఘం సముక్త కార్యదర్శి విష్ణు సాగర్, గ్రేటర్ హైదరాబాద్ సగర సంగం అధ్యక్షులు రవి సాగర, గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ ఆవుల వెంకట్ రాములు సగర, వనపర్తి జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావుల నాగరాజ సగర, జిల్లా ఉద్యోగుల సంఘం వేముల రాములు సగర, రాష్ట్ర శారదగా మహిళా అధ్యక్షురాలు మహేశ్వరి సాగర్, వనపర్తి పట్టణ సాగర సంఘం అధ్యక్షులు చీర్ల గోవర్ధన్ సాగర్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ సాగర్, వనపర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చందర్ సాగర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చీర్ల సత్యం సాగర్, పాన్గల్ మండల్ టిఆర్ఎస్ అధ్యక్షులు వీరాసాగర్, తదితరులు సాగర్ లు పాల్గొన్నారు.

# బోనాల సందర్భంగా పలు ఆలయాలను సందర్శించిన కార్పొరేటర్



అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:
ఈస్ట్ మారేడ్పల్లి మరియు కంటోన్మెంట్ ప్రాంతాల్లో బోనాల ఉత్సవాల సందర్భంగా వచ్చిన ఆహ్వానాల మేరకు 150వ డివిజన్ కార్పొరేటర్ కొంటాం దీపిక ఆదివారం పలు అమ్మవారి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటగా మొండా డివిజన్ అంబేద్కర్ కాలనీలోని నల్ల పోచమ్మ ఆలయంలో సాకును సమర్పించారు. అనంతరం బాలంరాయి ప్రాంతంలోని దండు మారెమ్మ దేవాలయం మరియు ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. తరువాత లోయనగర్‌లోని రేణుక ఎల్లమ్మ దేవాలయం మరియు నల్ల పోచమ్మ ఆలయంలో కూడా సాకును సమర్పించి, ప్రజల ఆయురారోగ్య భద్రత కోసం అమ్మవారిని ప్రార్థించారు.

# నిరుపేద పెయింటింగ్ కళాకారుడికి నిత్యావసర సరుకుల పంపిణీ

-ఫోటో. పెయింటర్ బ్రహ్మ కు నిత్యావసర సరుకులు అందిస్తున్న కళాకారులు.



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సీనియర్ పెయింటింగ్ కళాకారులుగా పనిచేసి ప్రమాదవశాత్తు పెయింటింగ్ చేస్తూ ప్రమాదానికి గురికాగా ఆదివారం పెయింటర్ బ్రహ్మను కలిసి పరామర్శించి నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు, 8000 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అలాగే సీనియర్ వయోభారంతో ఇబ్బందులు పడుతున్న మరో పెయింటర్ ప్రకాశ్( సన్ ఆర్ట్స్)ను పరామర్శించి పండ్లను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం బుసి ఆర్ట్స్ గా సేవలందించి మృతి చెందిన మరో సీనియర్ పెయింటర్ కళాకారుడు అనంత కృష్ణ స్వామి సంతాప సభ ఏర్పాటుచేసి ఆయన చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పెయింటింగ్ కళాకారులుగా సంవత్సరాల తరబడి పనిచేస్తున్న కళాకారులకు ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిస్టులు కిషన్, మహదేవన్, చారి, లింబారి లక్ష్మణ్, వేణు, సాయిబాబా, శ్రీను, శెట్టి, చందు, గంగాధర్, హన్మండ్లు, రాజు, బలవీర్, గణేష్, రాజ్ కుమార్, దేవ, రవి తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్



అక్షర విజేత కామేపల్లి:-
సింగరేణి మండలం కారేపల్లి కి చెందిన మారబోయిన రామచంద్రయ్య - రమాదేవి ల కుమారుడు వంశీకృష్ణ- పావని ల వివాహ నిశ్చయ తాంబూల కార్యక్రమం కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో మరియు కామేపల్లి మండలం పింజరమడుగు తండాకు చెందిన గుగులోత్ సక్రాం- పద్మ ల కూతురు ఇందు - విజయ్ ల వివాహం స్థానిక ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ శుభకార్యాలలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ అఖిలభారత మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ వధూవరులకు అక్షింతలు వేసి నిన్ను నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ కు విచ్చేసిన యాదవులతో ఇష్టా గోష్టి గా మల్లిబాబు యాదవులమంతా ఐక్యంగా ఉంటే ఏమైనా సాధించుకోవచ్చని, రుణాలు కూడా పొందవచ్చని, గతంలో కూడ రాజకీయంగాపదవులు ఐక్యంగా ఉండి సాధించుకున్నామని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రాజకీయాలు వర్గాలకు అతీతంగా మన యాదవులు ఎక్కడ పోటీ చేసినప్పటికీ యాదవులు ఐక్యంగా సహకరించి గెలిపించుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మారబోయిన వీరప్రసాద్ నాగరాజు వెంకన్న, రమేషు ఉపేందర్ శ్రీను, ఎనిక రవీందర్, బాదావత్ నాగరాజు భూక్య నాగేంద్రబాబు పాడిబండ ప్రసాదు నారాయణ ఉపేందర్, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి కి నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



అక్షర విజేత ఏదులాపురం మున్సిపాలిటీ
ఎదులాపురం మున్సిపాలిటీ, పరిధిలోని జలగం నగర్ కి చెందిన స్వామి (60), అనారోగ్య సమస్యల కారణంగా ఈ రోజు ఉదయం తుదిశ్వాస విడిచారు.స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ వారి స్వగృహం జలగం నగర్ నందు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తన సొంత నిధులు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి అలాగే వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు.అలాగే వారి కుటుంబాన్నీ ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు సంగయ్య,నాగయ్య,అబ్దుల్,శ్రీను,అజీజ్ పాషా,రామారావు,మదారు, కళ్లెం.శేష్ రెడ్డి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ ప్రైవేటు పార్ట్నర్ షిప్ టూరిజం ప్యాకేజీ క్రింద పర్యాటక ప్రాంతాల్లో కాటేజ్ ల నిర్మాణం చేపట్టాలి

## టూరిజం మంత్రికి లేఖ రాసిన మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి




అక్షరవిజేత, పాపన్నపేట
మెదక్ నియోజకవర్గం లోని ప్రముఖ పర్యటక ప్రాంతాల్లో భక్తుల వసతి కోసం పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ ప్యాకేజీలో చేర్చి భక్తుల వసతి కోసం కాటేజీలను నిర్మించాలని తెలంగాణ రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు విజ్ఞాపన పత్రం అందజేసినట్లు మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి తెలిపారు. అందులో ప్రధానంగా మొదటిది తెలంగాణలో అతిపెద్ద పుణ్యక్షేత్రము, పర్యాటక కేంద్రమైన శ్రీ ఏడుపాయల వన దుర్గా భవాని దేవస్థానంలో 25 కాటేజీలను నిర్మించాలని, మెదక్ పట్టణంలో ఉన్న ఖిల్లాకు వాటికి కావలసిన వసతులు సమకూర్చాలని, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెదక్ సీఎస్ఐ చర్చి ప్రాంగణంలో వచ్చేటువంటి టూరిస్టులకు, భక్తులకు సౌకర్యార్థమై 10 కాటేజీలను నిర్మించాలని, మెదక్ జిల్లా సరిహద్దు ప్రాంతమైనటువంటి పోచారం వైల్డ్ లైఫ్ బోర్డ్సెంచరీలో అక్కడికి వచ్చేటువంటి పర్యాటకుల కొరకు ఒక ఆరు కాటేజీలు నిర్మించవలసిందిగా మంత్రి గారిని కోరడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి వివరించారు.

# 2009-10 ఎస్ ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

అక్షరవిజేత,పావన్నపేట
మండల కేంద్రమైన పావన్నపేటలో ఆదివారం 2009-10 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. 15 యేళ్ల తర్వాత కలిసిన పావన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు ఒకరి కొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటు, తమ కుటుంబాలను పరిచయం చేసుకుంటు, తాము చేస్తున్న ఉద్యోగాలు,వ్యాపారాలు, ఇతర జీవనోపాధి కార్యక్రమాలను వివరించారు.ఈ సంధర్భంగా నాడు తమకు విద్యాబుద్ధులు చెప్పిన టీచర్లు మహేందర్ రెడ్డి ,మోహన్ రాజ్, భాస్కర్, సూర్యకళ, జ్ఞానోభ, శ్రీనివాస్, అంజాగౌడ్,రాజశేఖర్, మల్లేశం, అమిత్ కుమార్,కొండల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, పోచయ్య, ఆసిఫ్, తులసీరాంలను జ్ఞాపికలతో సత్కరించారు. ఆట పాటలతో సందడి చేశారు. పూర్వ విద్యార్థులు దిలీప్, దత్తు, సూఫీ కార్యక్రమ నిర్వాహణ బాధ్యతలు చూశారు.అనంతరం విద్యార్థులు ఆట పాటలతో సందడి చేశారు.



# కాంగ్రెస్ చేస్తున్న దోపిడీని నిలదీస్తాం: కేటీఆర్



## రూ.160 కోట్ల దోపిడీకి తెరతీసిన జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు

## కాంగ్రెస్ నాయకుల తీరుతో కంపెనీలు పారిపోతున్నాయి

## బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

అక్షర విజేత,పరకాల/హన్మకొండ

కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు సమీపంలో నాలా నిర్మాణం కోసం 160 కోట్ల దోపిడీకి మంత్రులు ఎమ్మెల్యేలు తెరలేపారని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి అద్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి స్థాపించిన పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500మంది



మహిళలకు గతంలో కుట్టు శిక్షణ ఇవ్వడం జరిగింది. వారందరికి ఆదివారం పరకాల లలిత కన్వెన్షన్ హాల్లో పరకాల, నడికూడ మండలాలకు చెందిన మహిళలకు కుట్టు మిషన్లు పపిణి చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. మెగా టెక్స్టైల్ పార్క్ సమీపంలో కాలువ నిర్మించడానికి జనవరి నెలలో రూ.137 కోట్లతో టెండర్లు పిలిచి టెండరింగ్ పూర్తి అయినప్పటికీ, ఆ పనికి తట్టెడుమట్టికూడ పోయకుండానే మార్చి నెలలో అదే పనికి ఎస్టిమేషన్ సరిపోదంటు మరో రూ.160 కోట్లు పెంచుతూ రీ టెండర్స్ పిలవడంలో మతలాబేంటంటు కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఒక కాలువ నిర్మాణంలో సుమారు రూ.160 కోట్ల దోపిడీకి జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు తెరలేపారని ఆరోపించారు. కాంగ్రెస్ అంటేనే దోపిడి అని, ఆ దండుపాళ్యం మూతా ఆటలు ఆడనివ్వమంటు కాంగ్రెస్ నాయకులపై కేటీఆర్ విరుచుకుపడ్డారు. ఓరుగల్లుకు తల మానికమైన ఆజాంజాహీ మిల్లు గత పాలకుల పుణ్యమా అని మూతపడిందన్నారు.ఎంతో నైపుణ్యం కలిగిన చేనేత కార్మికులు ఆజాంజాహి మిల్లు మూతపడ్డాక, పొట్ట చేత పట్టుకుని ఇతర రాష్ట్రాలకు వలస పోయిన చరిత్రను మరువలేమన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత చేనేత కార్మికుల నైపుణ్యాని గుర్తించి, వలసలు నివారించాలని, స్థానిక యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పం వరంగల్ కేంద్రంగా ఆజాం జాహీ మిల్లుకు బదులుగా కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ నిర్మించుకోవడం జరిగిందన్నారు. అప్పటి ఎమ్మెల్యేగా ధర్మారెడ్డి టెక్స్టైల్ పార్క్ నిర్మాణం కోసం రైతులను ఒప్పించి 1500 ఎకరాల భూమి సేకరించడం జరిగిందంటూ ధర్మారెడ్డి కృషిని కొనియాడారు. 2023లో తీవ్ర కరోనా కాలమైనప్పటికి, అనేక కంపెనీలతో చర్చించి కైటెక్స్, యంగ్ ఇండియా, గణేశా వంటి ఎన్నో కంపెనీలను ఒప్పించు టెక్స్టైల్ పార్క్ కు తీసుకురావడం జరిగిందన్నారు.ప్రస్తుతం కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో పలు కంపెనీలలో 25వేల మందికి ఉద్యోగ కల్పించనున్నట్లు



కంపెనీలు ప్రకటిస్తే, కాంగ్రెస్ నాయకులు పైరవీల పేరుతో చేస్తున్న బెదిరింపులను తట్టుకోలేక కంపెనీలు పారిపోతున్నాయన్నారు. అధికారంలోకి రావడానికి ముందు కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పేరుతో అనేక హామీలు ఇచ్చి, ఏ ఒక్కటి నెరవేర్చని పరిస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. వ్యవసాయ కూలీ మహిళలకు రూ. 2500, రూ.4 వేల పెన్షన్, తులం బంగారం, ఉచిత గ్యాస్ పంపిణీ, అన్నీ ఉత్త మాటలు గానే మిగిలాయన్నారు. ఉచిత బస్సు మాత్రం అమలు చేసి మొత్తం ఎగవేస్తామంటే చూస్తూ ఊరుకోకూడదంటు మహిళలనుద్దేశించి ప్రసంగించారు. జరుగబోయె స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ ను ఆదరించి అక్కున చేర్చుకోవల్సిన అవసరం ఉందన్నారు.మీరు చూపించే ఆదరణ చూసిన కాంగ్రెసు నాయకులకు దిమ్మ తిరిగి ఒళ్ళు దగ్గర పెట్టుకోని పనిచేసేలా ఉండాలన్నారు. ఈ సమావేశంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, దాస్యం వినయ్ భాస్కర్, శంకర్ నాయక్, నన్నపనేని నరేందర్, గండ్ర వెంకటరమణారెడ్డి ,మాజీ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మరావు, ఏనుగు రాకేష్ రెడ్డి, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగుర్ల వెంకన్న, మేడిపెల్లి శోభన్, మాజీ ఏనుమాముల మార్కెట్ కమిటీ చైర్మన్ చింతం సదానందం, పరకాల మండలం అధ్యక్షులు చింతిరెడ్డి మధుసూదన్, మాజీ జడ్పీటిసి సిలువేరు మొగిలి, బిఆర్ఎస్ నాయకులు నేతాని శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డుల పంపిణీ చేసిన జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్

అక్షరవిజేత. దేవరకొండ

%×%దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండల పరిధిలోని పోలేపల్లి ఎక్స్ రోడ్డు ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వం నుంచి మంజూరు అయిన నూతన రేషన్ కార్డులను నల్గొండ జిల్లా ఇంచార్జ్ మంత్రి, ఎస్టి, ఎస్సీ మైనార్టీల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ , ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ,నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మంత్రి మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో షెడ్యూల్డ్ కులాలు, తెగలు, అల్పసంఖ్యాక వర్గాల ప్రజల సంక్షేమానికి తననవంతుగా ఎక్కువ నిధులు అందించి సహకరిస్తానని, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, సంక్షేమ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు.దేవరకొండ నియోజకవర్గంలో శాసనసభ్యులు కోరిన విధంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, రోడ్ల అభివృద్ధి ,ఎస్సి,ఎస్టి సబ్ ప్లాన్ నిధులు కేటాయించి తన వంతు సహకారాన్ని అందిస్తానని మంత్రి చెప్పారు గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, అలాంటిది తమ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతున్నదని, అంతేకాక ధనవంతులతో సమానంగా సన్న బియ్యంతో భోజనం చేసే విధంగా చర్యలు చేబడుతున్నాం.ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని, ఉచిత బస్సు ప్రయాణం, 60 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అమలు చేసిన ఘనత రేవంత్ రెడ్డి దే అన్నారు. తమ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణతో పాటు, 42 శాతం బీసీ రిజర్వేషన్ కు సిఫారసు చేయడం జరిగిందని, ఎక్కడా లేని విధంగా కులగణన చేశామని, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అమలు చేస్తున్న కార్యక్రమాలు పేదలకే చేరాలని తెలిపారు. తన మంత్రిత్వ శాఖల ద్వారా తప్పనిసరిగా దేవరకొండకు ఎక్కువ నిధులను ఇచ్చేందుకు కృషి చేస్తానని మంత్రి పునరుద్ఘాటించారు స్థానిక శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, అందులో భాగంగానే దేవరకొండ నియోజకవర్గంలో ఇప్పటివరకు కొత్తగా 11736 కొత్త రేషన్ కార్డులను ఇవ్వడం జరిగిందని, అంతేకాక రేషన్ కార్డులలో 15837 మందిని సభ్యులుగా చేర్చి వారందరికీ సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నాం అని అన్నారు.ప్రతి ప్రభుత్వ పథకాన్ని పొందేందుకు రేషన్ కార్డు అవసరమని ,గత పది సంవత్సరాలలో ప్రభుత్వం రేషన్ కార్డులివ్వనందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు తొమ్మిది రోజుల్లో 9000 కోట్ల రూపాయల రైతు భరోసాని ఇచ్చిందని, రుణమాఫీలో భాగంగా దేవరకొండ నియోజకవర్గం లో 360 కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని, అర్హులైన ప్రతి ఒక్కరికి సన్నబియ్యమిస్తున్నామని తెలిపారు ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన ఎస్ఎల్బీసీ, డిండి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ఇతర నియోజకవర్గాలతో సమానంగా దేవరకొండను అభివృద్ధి చేస్తానని తెలిపారు దేవరకొండ నియోజకవర్గానికి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల్లో ఎక్కువ నిధులు కేటాయించాలని, రహదారులు లేని తండాలకు రహదారులకు నిధులు మంజూరు చేయాలని ,మైదాన ప్రాంతంలో ఐటిడిఏ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి కు విజ్ఞప్తి చేశారు శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 1800 కోట్ల రూపాయలతో డిండి ప్రాజెక్టును చేపట్టడం జరిగిందని, గత ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోలేదని, దేవరకొండ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని, భూ భారతి, బిసి కులగనన, చేపట్టామని, దేవరకొండ లాంటి వెనుకబడిన ప్రాంతం అభివృద్ధికి అందరూ సహకారం అందించాలని కోరారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రేషన్ కార్డు నిరంతర ప్రక్రియ అని, అయితే చనిపోయిన వారి పేర్లను రేషన్ కార్డులో నుండి తొలగించే విధంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చెప్పాలని కోరారు సన్న బియ్యం పంపిణీ విషయంలో చౌకధర దుకాణా డీలర్లు పారదర్శకంగా ఉండాలని ,ఈ విషయంలో ఎలాంటి ఆరోపణలున్న తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు కోరారు అన్ని ప్రభుత్వ పథకాలు లబ్దిపొందేందుకు ,ముఖ్యంగా హెల్త్ ఇన్సూరెన్స్ పథకాన్ని పొందేందుకు రేషన్ కార్డు తప్పనిసరి అని అన్నారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 62155 కొత్త రేషన్ కార్డులు జారీ చేశామని, అంతేకాక 80201 మందిని రేషన్ కార్డులలో కొత్తగా సభ్యులుగా చేర్చడం జరిగిందని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, అటవీ భూముల సర్వే తదితరాల వల్ల భూ సమస్యలు తీరే అవకాశం ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యునాయకులు,లబ్ధిదారులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు




# ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లిని కలిసిన కందికట్కూరు గ్రామస్తులు



అక్షర విజేత ఇల్లంతకుంట:

మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ క్యాంప్ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిసిన కందికట్కూర్ డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు, వారు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మంజూరు చేసినటువంటి డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు ప్రోసిడింగ్ కాపీలు ఇవ్వాలని ఎమ్మెల్యేని కోరారు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రమణ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కిషోర్ గౌడ్,మాజీ సర్పంచ్ అనిత,తిరుపతి,రంగు రజిని, మహేష్,వెంకటేష్,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం..

## ఇస్నాపూర్ బీరప్ప దేవాలయం నిర్మాణానికి 10 లక్షల రూపాయల విరాళం అందించిన ఎమ్మెల్యే జిఎంఆర్.. ఘనంగా బీరప్ప విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం..



అక్షర విజేత పటాన్ చెరువు

మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ దైవ చింతనను అలవాటు చేసుకోవాలని.. నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణాలకు నిరంతరం సంపూర్ణ సహకార అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే జి ఎం ఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆలయ నిర్మాణానికి ఉడతా భక్తిగా పది లక్షల రూపాయల విరాళం అందించామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం వ్యాప్తంగా ఇప్పటివరకు సొంత నిధులతో 200లకు పైగా దేవాలయాలు నిర్మించడంతోపాటు ప్రతి ఒక్కరిలో పరమత సహనం పెంపొందిస్తున్నామని తెలిపారు. నూతన దేవాలయాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామన్నారు..ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, దశరథ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# భవన కార్మికుల మహాసబ



అక్షర విజేత ఇల్లంతకుంట:

భవన నిర్మాణ రంగాల కార్మికులందరూ సోమవారం సిద్దిపేటలో జరగబోయే మహాసభకు భారీ ఎత్తున తరలిరావాలని సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు పండుగ శంకర్ కోరారు. భవన కార్మికులందరూ ప్రతి మండలం నుండి ప్రతి గ్రామం నుంచి ప్రతి ఒక్క కార్మికుడు కదిలి వచ్చి ఈ యొక్క సభను విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం మన యొక్క సాధక బాధలను మన కార్మిక మంత్రి తో విన్నపం చేసుకుంటాం కాబట్టి మనం మన యొక్క హక్కుల గురించి మరియు మనకు 55 సంవత్సరాలకే పెన్షన్ రావాలని సాధారణ మరణానికి రెండు లక్షల వరకు కార్డులు స్వచ్ఛతంగా ఉంచే విధంగా మన ఒక డిమాండ్లను వారి ముందు ఉంచి సభలో అందరూ పాల్గొని సభను విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం, సోమవారం పనులన్నీ బందు చేయవలసిందిగా సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలం ప్రతి గ్రామం కార్మికులందరూ బంధు ప్రకటించి ఈ సభకు రావాల్సిందిగా కోరుతున్నాం అని జిల్లా అధ్యక్షుడు తెలపడం జరిగింది.

# ఆటపాటలతో అలరించిన ఆల్ ఫోర్స్ విద్యార్థులు

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ నగరంలో ఆల్ ఫోర్స్ పాఠశాలలో ఫ్రెషర్స్ విద్యార్థులు ఆటపాటలతో పసందైన డ్యాన్సులతో ఉర్రూతలూగించారు. ఈ సందర్భాంగా విద్యాసంస్థల అధినేత వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత పదో తరగతి వరకు చదువులు ఒకటయితే ఇంటర్మీడియట్ రెండేళ్లు కష్టపడి చదివితే ఐఐటి, ఎన్ఐటి, ధేశంలోనే అత్యున్నతమైన పేరొందిన యూనివర్సిటీలలో తమ ఆల్ ఫోర్స్ విద్యార్థులు ప్రతిభ చాటుతున్నారని తెలిపారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి విద్యల తల్లి సరస్వతి మాత చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని వేడుకగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు తరగతి గదుల్లో బోధిస్తున్నటువంటి విషయాలను చాలా సులభంగా నేర్చుకోవడానికి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా సంస్కృతి సాంప్రదాయాలను సైతం పరిరక్షించినారువుతారని అభిప్రాయపడుతూ ప్రతి విద్యార్థి సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని నూతన ఉత్సాహంతో ముందుకు పయనించాలని వారు సూచించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ప్రత్యేక దృష్టి ఉంటుందని ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి విద్యల తల్లి సరస్వతి మాత చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని వేడుకగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు తరగతి గదుల్లో బోధిస్తున్నటువంటి విషయాలను చాలా సులభంగా నేర్చుకోవడానికి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా సంస్కృతి సాంప్రదాయాలను సైతం పరిరక్షించినారువుతారని అభిప్రాయపడుతూ ప్రతి విద్యార్థి సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని నూతన ఉత్సాహంతో ముందుకు పయనించాలని వారు సూచించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ప్రత్యేక దృష్టి ఉంటుందని,




వార్షిక ప్రణాళికల భాగంగా వివిధ దశల్లో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. వార్షిక ప్రణాళికల భాగంగా వివిధ దశల్లో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. తమ కళాశాలలో చదువుతున్న వద్యార్థులకు మంచి విద్యతోపాటు క్రమ శిక్షణకు అలవాటు పడాలని, అపుడే తమ భవిష్యత్తు జీవితంలో ఉన్నత స్థయిలో సత్తాచాటగలరని అన్నారు. తమ ప్రతిష్టాత్మక ఆల్ ఫోర్స్ కళాశాలలో మెరుగైన ఉన్నత స్థాయి విద్యను అందించడంలో మంచి పేరు ఉందని, అందువల్లే నిజామాబాద్ లో ఉన్ విద్యార్థులకు మంచి విద్య అందించి ఐఐటి, ఎంసెట్ కోర్సుల్లో ఉత్తమ కోచింగ్ అందించడమే ఆల్ఫోర్స్ విద్యా సంస్థల ప్రధాన ఉద్దేశమని అన్నారు. తమ విద్యార్థులకు ఐఐటిలో చదువుకోసం దేశంలోనే ప్రఖ్యాతినొందిన ఐఐటి కళాశాలలో ప్రతిభ కనబరిచారని తెలిపారు. ఐఐటి చదువుల కోసం విద్యార్థులు కష్టపడి ఉన్నతస్థాయిలో స్థిరపడాలని కోరారు. దేశ వ్యాప్తంగా గల 28 ఐఐటి యూనివర్సిటీలు ఉండగా అందులో 25 ఐఐటి కళాశాలల్లో మ విద్యార్థులు సీట్లు సాధించడమే లక్ష్యమని అన్నారు. ఇంటర్లో ఈ రెండు సంవత్సరాలు చదువుపైనే శ్రద్దపెడితే తమ జీవితమే మారిపోతుందని, భవిష్యత్ బంగారుమయంగా మారుతుందన్నారు. అదు తమ తల్లిదండ్రులు ఆశించిన లక్ష్యాలను కలలను నెరవేర్చినవారవుతారని అన్నారు. ఈసందర్భంగా విద్యార్థనీ విద్యార్థులు చేసిన డ్యాన్సులు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రతిష్టాత్మక విద్యాసంస్థలైన ఐఐటీలలో, ఎన్ఐటీలలో, ఎయిమ్స్ లో తదితర ఖ్యాతి గడిచిన కళాశాలలో సీట్లు సాధించిన అల్ఫోర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. వారి తల్లిదండ్రులకు ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రధానంగా విద్యార్థులు చేసినటువంటి "అమ్మ నువ్వు ఇచ్చిన జీవితం చాలా విలువైనది" "మొబైల్ ఫోన్ వద్దు పుస్తకాలే ముద్దు" నాటికలు చాలా ఆకట్టుకున్నాయి.



## పటాన్చెరు శాసనసభ్యులు గ్రూడెం మహిపాల్ రెడ్డి ప్రథమ కుమారుడు దివంగత గూడెం విష్ణువర్ధన్ రెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా..



అక్షర విజేత పటాన్చెరు
పటాన్చెరు డివిజన్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో జిఎంఆర్ అభిమాని ఎస్.కె పంతులు జహంగీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని.. నివాళులు అర్పించిన గూడెం కుటుంబ సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు. అనంతరం వర్తకులకు, రైతులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి, కుమారులు గూడెం విక్రం రెడ్డి, గూడెం సంతోష్ రెడ్డి, గూడెం సందీప్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మార్కెట్ వర్తక సంఘం ప్రతినిధులు, జిఎంఆర్ యువసేన సభ్యులు, పట్టణ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు.



## బిచ్కుందలో ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభమయ్యేనా...?

### మూడు అప్లికేషన్ వచ్చాయి కలెక్టర్ కార్యాలయానికి పంపించాం: తాహసిల్దార్ వేణుగోపాల్



అక్షర విజేత బిచ్కుంద
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో ఉన్న ఆధార్ నమోదు కేంద్రం గత కొన్ని నెలలుగా మూసివేయబడి ఉంది. కొత్త ఆధార్ కార్డుల నమోదు, మార్పులు, చేర్పుల కోసం మండల ప్రజలు పిట్లం, కొడప్ గల్, మద్నూర్ మండలాలకు వెళ్ళవలసి వస్తుంది. ఎటు వెళ్లిన దాదాపు 20 నుంచి 30 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తుందని, చిన్నపిల్లలను, తీసుకువెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు తెలిపారు. ఆధార్ నమోదు కేంద్రం లేకపోవడంతో చాలా అవస్థలు పడుతున్నామని ప్రజలు వాపోయారు. ఈ విషయంపై బిచ్కుంద తహసిల్దార్ వేణుగోపాల్ కు వివరణ కోరగా ఆధార్ నమోదు కేంద్రం కొరకు మూడు అప్లికేషన్ వచ్చాయని, వాటిని కలెక్టర్ కార్యాలయానికి పంపించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ కేంద్రం గురించి పలుమార్లు మండల ప్రజలు ఫిర్యాదు చేశారని, మండల ప్రజలు ఆధార్ నమోదు కేంద్రం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కలెక్టర్ కార్యాలయ సూచన మేరకు ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటానన్నారు.

## జేసీఐ శిక్షణ శిబిరానికి తేజస్వి తిరునగరి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఈ నెల 25 నుంచి 27 వరకు హైదరాబాద్ లో జోన్ 12, హైదరాబాద్ నవ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జేసీఐ స్పీచ్ క్రాఫ్ట్-2.0 శిక్షణ శిబిరానికి తేజస్వి తిరునగరి హాజరు అయ్యారు. జేసీఐ లో ట్రైనర్ గా అవడానికి ఈ శిక్షణ తప్పనిసరి హాజరై ఉండాలని, ఈ శిబిరంలో 30 సభ్యులకు మాత్రమే అనుమతిని ఇస్తారని తెలిపారు. పైలెట్ (ట్రైనర్) గా నేషనల్ ట్రైనర్ డా.శివ సత్యనారాయణ, కో పైలెట్ లుగా నేషనల్ ట్రైనర్లు డా . చందన, సత్యవాణి శిక్షణ నైపుణ్యాలను నేర్పిస్తారు. తేజస్వి తిరునగరి తండ్రి అయిన జేసీఐ ఇందూర్ పూర్వ అధ్యక్షునిగా వ్యవహరించారు. ప్రస్తుతం వారు మోటివేషనల్ శిక్షణుడిగా సేవలందిస్తున్నారు. తేజస్వి రాసిన " ది పర్సూట్ ఆఫ్ హ్యాపీనెస్"పుస్తకాన్ని ట్రైనర్ లకు అందించారు. ట్రైనర్ లు తేజస్విని అభినందించారు. ఈ కార్యక్రమంలో జోన్-12 అధ్యక్షులు చతుర్వేది, పూర్వ - జోన్ అధ్యక్షులు డా. రవికాంత్, నల్ల సంతోష్ అతిథులుగా ఉపాధ్యక్షుడు సంకీత్ జైన్, జోన్ డైరెక్టర్ (శిక్షణ విభాగం) నార్లపురం రాజు, కార్యక్రమం చైర్మన్ వజ్జ మహేందర్, ట్రైనర్ రఘునందన్, హోస్ట్ అధ్యక్షురాలు స్వప్న అరెల్లితో పాటుగా ఉభయ తెలుగు రాష్ట్రాల సభ్యులు పాల్గొన్నారు.



## బిజెపిలో భారీ చేరికలు



అక్షర విజేత ఇల్లంతకుంట:
మండలంలోని వంతడుపుల గ్రామం నుండి పెద్ద ఎత్తున వచ్చి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి , కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి చేతుల మీదుగా బీజేపీ కండువా కప్పుకొని గ్రామ యువకులు వివిధ పార్టీల నుంచి భారీ ఎత్తులో భారతీయ జనతా పార్టీ లో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు,మండల అధ్యక్షులు మాట్లాడుతూ భారత దేశ ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు చేస్తున్న సంక్షేమ పథకాలు,బడుగు బలహీన సబ్బండ వర్గాలకు, ప్రతి గ్రామానికి అందిస్తున్న మోడీ సుపరిపాలన చూసి ఆకర్షితులై మోదీ బాటలో నడిచేందుకు బిజెపిలో భారీ చేరికలు జరగాయని తెలిపారు,ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి,మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్, అడిచెర్ల రాజు,సామ బాలురెడ్డి,చిమ్మనగొట్టు శ్రీనివాస్, , సామ సంతోష్ కుమార్,తదితరులు పాల్గొనడం జరిగింది.

## బహిలంపూర్ లో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ



అక్షర విజేత గజ్వేల్ :
సిద్దిపేట జిల్లా ములుగు మండలం బహిలంపూర్ గ్రామంలో ఆదివారం రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక మండల తహసీల్దార్ రవీందర్ రెడ్డి ఎస్ఐ విజయ్ కుమార్హాజరయ్యారు, రజక సంఘం అధ్యక్షులు బాల మల్లేష్ ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గం రజక సంఘం అధ్యక్షులు అధ్యక్షులు ఎల్లేష్, జిల్లా ఉపాధ్యక్షుడు రాము, శ్రీధర్, ప్రజ్ఞాపూర్ నర్సింలు, ములుగు మండల అధ్యక్షుడు కనకరాజు, స్థానిక రజక సోదరీమణులు సోదరులు పాల్గొని వీరనారి ఐలమ్మ విగ్రహావిష్కరణ చేసి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మధు సుధన్, రజక సంఘం నాయకులు జూపల్లి ప్రవీణ్, ఆంజనేయులు,స్వామి,మహేష్, సతీష్, అనీల్, శివ కుమార్,నర్సింలు, సంతోష్ భాస్కర్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా జరిగిన చిన్నారి మహితారెడ్డి అన్నప్రాసన మహోత్సవ వేడుక

**ముఖ్య అతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు.**

**కార్యక్రమానికి పలువురు మండల నాయకులు హాజరు .**

అక్షర విజేత తల్లాడ:-

తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ వీడీసీ మాజీ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జోనల్ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి,లలిత కుమారి దంపతుల మనవరాలు (దగ్గుల ఉమేష్ రెడ్డి,సింధు దంపతుల కుమార్తె) దగ్గుల మహితా రెడ్డి అన్నప్రాసన వేడుక ఆదివారం తల్లాడలోని వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహనరెడ్డి హాజరై చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి



దుగ్గిదేవర వెంకట్ లాల్, ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు,జివిఆర్, దగ్గుల నాగిరెడ్డి,కిషోర్ రెడ్డి, తేళ్ళూరి రఘు, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్...సిద్ధాంత పరంగా మాట్లాడాలి కానీ తప్పుడు ఆరోపణలతో ప్రజలను మభ్యపుచ్చాలని ప్రయత్నం చేయడం సరైన పద్ధతి కాదు..?

**ఆంధ్ర నాయకత్వం కంటే ఎక్కువగా కెసిఆర్ కుటుంబం దోచుకుతిన్నారు,ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు**

**ఫామ్ హౌస్ లో జరిగిన పాపాలు కడుక్కోవడానికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి కుట్టుమిషన్లను పంపిణీ చేస్తున్నారు.మొరం దోపిడీ చేసిన పెద్ద దొంగ మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మరెడ్డి**

**ఇచ్చిన ఏ వాగ్దానాన్ని నెరవేర్చని బిఆర్ఎస్ నాయకులకు మాట్లాడే నైతిక హక్కు లేదు,దిగజారుడు రాజకీయాలతో దుర్మార్గంగా మాట్లాడుతున్నారు**

**నీ చెల్లెను లిక్కర్ కేసు నుండి విడిపించుకోవడానికి బిఆర్ఎస్ పార్టీని బిజెపిలో విలనం చేస్తానని సీఎం రమేష్ ఇంటికి వెళ్లి చెప్పింది వాస్తవంకాదా, బిజెపి నాయకులు చేస్తున్న సవాలను స్వీకరించి నిరూపించుకో..?**

అక్షర విజేత, పరకాల/హన్మకొండ.

ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పత్రికా మీడియా మిత్రుల సమావేశంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ... కేటీఆర్ సంస్కారహీనంగా మాట్లాడుతున్నారు, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కాంట్రాక్టు పనుల కోసం దోపిడి వాస్తవం కాదా,సీఎంఆర్ఎఫ్ నిధులను దోచుకున్నది వాస్తవం కాదా, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రాజెక్టును అడ్డుపెట్టుకొని కైటెక్స్ వారిని బ్లాక్ మెల్ చేసి 15 కోట్లు బి ఆర్ ఎస్ పార్టీ కోట్టి వేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు.కాళ్లకు చెప్పులు లేని అయ్యకు ఇన్ని వేల కోట్లు ఎక్కడ నుండి వచ్చాయి, అభివృద్ధి ముసుగులో రాష్ట్రాన్ని దోచుకుతున్నార.మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రోడ్డు తన కాంట్రాక్టు పనుల కోసం వెడల్పు పేరుతో ఇండ్లు కూల్చి రోడ్లు వేసి కోట్లు దోచుకున్నారు.గృహలక్ష్మి పథకం పేరుతో పేదలకు నిలువ నీడ లేకుండా చేసి, వారిని మోసం చేసింది వాస్తవం కాదా..?ఫామ్ హౌస్ లో జరిగిన పాపాలు కడుక్కోవడానికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి కుట్టుమిషన్లను పంపిణీ చేస్తున్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోని సర్పంచ్ లకు బిల్లులు ఇవ్వకుండా పెండింగ్లో పెట్టి ఇబ్బంది గురి చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో వారికి బిల్లులు ఇప్పిస్తున్నాం అన్నారు.అభయ హస్తం క్రింద మీరు దోచుకున్నది,మేము తిరిగి ఇచ్చాము, ఇప్పటి వరకు పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 6 కోట్ల పావుల వడ్డీ రుణాలు మహిళలకు ఇచ్చాము.ప్రతి నెలకు దాదాపు 6500 కోట్ల అప్పు కట్టుకుంటూ ఆరు గ్యారెంటీ హామీలను అంచెలంచెలుగా నెరవేరుస్తున్నాం.10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా 5.98వేల పైచిలుకు రేషన్ కార్డులను ఇచ్చామని, నూతన రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అన్నారు. మూడు



నెలల ముందు ఇండ్లు ఇచ్చి మోసం చేసింది మీరు కాదా, ప్రగతి భవన్ సాక్షిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఉచిత ఎరువులు ఇస్తానన్నది వాస్తవం కాదా?మొరం దోపిడీ చేసిన పెద్ద దొంగ మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మ రెడ్డి, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లకు మోరాన్ని అందజేస్తున్నాం.పార్టీలకు అతీతంగా కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, తదితర సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందజేస్తున్నాం. అవినీతి రహిత పాలన మేము చేస్తున్నాం. గోదాం నుండి రాత్రి 11.30 గంటలకు యూరియాని దొంగిలించిన వారిని పోలీసులు కేసులు పెడితే తప్పా,బీసీల గురించి మాట్లాడే నైతికత మీకు లేదు, నీ పాలనలో బీసీ మంత్రిగా కెప్టెన్ లక్ష్మీకాంతారావు కాదా..?, ఎన్నికల ముందు రైతు భరోసా ఎగగొడితే మేము ఇచ్చాం, రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీకి లేదు.ప్రగతి భవన్ సాక్షిగా రైతులకు ఉచిత ఎరువులు ఇస్తానన్నారు,బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు సబ్సిడీ రద్దు చేసారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు సబ్సిడీలు ఇస్తున్నాం అని అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో సొంత ఇంటి కల నెరవేరుతుంది తుపాకుల ఎలగొండ స్వామి సొసైటీ చైర్మన్ ముదిగొండ

అక్షర విజేత ముదిగొండ:-

వనం వారి కిష్టపురం గ్రామం లో ఇందిరమ్మ ఇళ్ళకి ముగ్గులు పోసి ఆశీర్వదించిన ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి కాంగ్రెస్ ప్రభుత్వంలో సొంత ఇంటి కల నెరవేరుతుంది. గ్రామంలో నిర్మాణం చేపడుతున్న ఇందిరమ్మ ఇల్లకు ముగ్గ పోసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా యలగొండ స్వామి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు పోస్తూ వారి కుటుంబాన్ని చూస్తే ఎంతో సంతోషంగా ఉందనీ, ఈ సంతోషానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. ప్రజా పాలనలో నిత్యం ప్రజల సమస్యలపై, ప్రజల అభివృద్ధికై కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో పట్టుదలతో ముందుకెళుతుందన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులందరూ సంపూర్ణంగా ఇల్లు నిర్మాణం పూర్తి చేసి కుటుంబంతో సంతోషంగా సమాజంలో గౌరవంగా ఉండాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారు మధిర నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా అనేక సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తూ , విజయవంతంగా పూర్తి చేస్తున్నారన్నారు. మండల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని



అభివృద్ధికి మండల నాయకులు, అధికారులు, మండల ప్రజలందరూ పూర్తిగా సహాయ సహకారాలు అందించి అభివృద్ధిలో ముదిగొండ మండలాన్ని ముందంజలో ఉంచాలన్నారు.

## భారతదేశం గర్వించదగ్గ సేవలు చేసిన అబ్దుల్ కలాం

**అబ్దుల్ కలాం చిత్రం వేసిన రామకోటి రామరాజు**

అక్షర విజేత గజ్వేల్ :

అబ్దుల్ కలం 10వ వర్ధంతిని పురస్కరించుకొని సబ్బుబిళ్ల మీద అద్భుతంగా అబ్దుల్ కలాం చిత్రాన్ని చిత్రించి ఘన నివాళి అర్పించారు. గజ్వేల్ కు చెందిన కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భావి తరాలకు ఆదర్శప్రాయం అన్నారు. పేపర్ భాయ్ గా కుటుంబానికి ఆసరగా నిలిచి రాష్ట్రపతి స్థాయికి ఎదిగారు. ఆయనో భారతరత్న ఆవనో రాష్ట్రపతి ఆయనో రచయిత ఖురాన్ అంటే అభిమానం భగవద్గీత అంటే మమకారం మహోన్నతమైన మానవతావాది. భారత్ అణ్వస్త్ర పితామహునిగా పేరు గాంచిన కలాంకు మా సలాం అని అయన సేవలను కొనియాడారు. మన జననం ఓ సాధారణమైనదే కావొచ్చు కానీ మరణం మాత్రం ఒక చరిత్రను సృష్టించేదిగా ఉండలని అయన మాటలు మరవొద్దన్నారు.






# పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో... ముమ్మరంగ వాహనాల తనిఖీలు...

**పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో... ముమ్మరంగ వాహనాల తనిఖీలు...**




అక్షర విజేత బిచ్కుంద

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని కందర్ పల్లిలో ఎస్సై మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు అధికారులు ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు లైసెన్సులు, ఇన్సూరెన్స్, ధ్రువీకరణ పత్రాలు తమ వెంట తప్పనిసరిగా ఉంచాలన్నారు. దూర ప్రయాణం చేసేవారు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని తెలిపారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలను నడపరాదని, దానివలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. వాహనాల ధ్రువీకరణ పత్రాలు లేనిచో వాహనాన్ని సీజ్ చేసి కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోండి సారు....

**వీధి కుక్కలతో భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు**



అక్షర విజేత బిచ్కుంద

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపాలిటీ పరిధిలో వీధి కుక్కల బెడద అధికమైంది. కుక్కలు గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తు దాడి చేసే అవకాశం ఉందన్నారు. దీంతో రోడ్లమీద ప్రయాణించాలంటే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. వీటివలన ప్రజా ఆరోగ్యానికి, భద్రతకు ముప్పు వాటిల్లుతుంది. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలపై దాడులు జరిగే అవకాశం ఉందని, కుక్కలు అధికంగా మొరగడం వలన నిద్రకు భంగం కడగడం శబ్ద కాలుష్యం వంటి సమస్యలు ఏర్పడతాయని, కుక్కలు రోడ్లపై, బహిరంగ ప్రదేశాలపై మల విసర్జన చేయడం వలన పరిసరాలు అపరిశుభ్రంగా మారుతాయని, ఇది వ్యాధులు వ్యాపించే ప్రమాదాన్ని పెంచుతుందన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకముందే మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కల బెడద తగ్గించడానికి సమగ్ర చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

అక్షర విజేత, మహదేవపూర్:

జయశంక భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబట్ పల్లి గ్రామంలోని ఇటీవలే మరణించిన బాధిత కుటుంబాలకి ఆర్థిక సహాయం అందించాలని ఐటీ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు ఆదేశాల మేరకు అంబాట్ పల్లి గ్రామానికి చెందిన,పుట్ట రాజయ్య ,రాజనాల స్వామి .అర్కా ధర్మక్క ఇటీవల మరణించాగా వారి మూడు కుటుంబాలకు .కుటుంబానికి 5000/-రూపాయల చొప్పున మొత్తం 15000/ -రూపాయల ఆర్థిక సహాయం మాజీ సర్పంచ్ విలాస్ రావు బాధిత కుటుంబాలకు అందజేశారు.

# బాధితులకు అండగా మంత్రి పొంగులేటి: జిల్లా కాంగ్రెస్ నాయకులు రామసహాయం

### ఆత్మ కమిటీ చైర్మన్ చావా తో కలిసి పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం

పాలేరు నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని జిల్లా కాంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ అన్నారు.
తిరుమలాయపాలెం మండలంలోని కొక్కిరేణి,పాపాయిగూడెం,పిండిప్రోలు,కేశవాపురం, తెట్టలపాడు, ధమ్మాయిగూడెం,పాతర్లపాడు,పడమటి తండా,చంద్రుతండా,మేడిదపల్లి,బచ్చోడు,జూపెడ, కాకరవాయి గ్రామాల్లో ఇటీవల మరణించిన వారి నివాసాలను ఆదివారం సందర్శించి,కుటుంబ సభ్యులను పరామర్శించి,ఓదార్చారు.మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి,ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఏ ఒక్కరూ అధైర్య పడొద్దని శ్రీనన్న అండగా ఉంటారని బాధితులకు భరోసా కల్పించారు.పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి పది వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో పాలేరు నియోజకవర్గ ప్రజల సంక్షేమం,గ్రామాల



అభివృద్ధి రెండు కళ్లుగా మంత్రి పొంగులేటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు.ప్రజల కష్టకాలంలో బాధితులకు అండగా నిలవడంలో మంత్రి పొంగులేటికి సాటి ఎవరు లేరని శ్రీనివాస రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు బోడ మంగీలాల్,కొప్పుల అశోక్ ,మాజీ ఎంపీటీసీలు గుగ్గిళ్ల అంబేద్కర్,గోళ్ల రేణుక లింగయ్య,నాయకులు ఉన్నం రాజశేఖర్,చీమ లక్ష్మయ్య,జడల నగేష్,యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేష్ నాయక్,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ దారుల మహాగర్జన విజయవంతం చేయాలి

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి



అక్షర విజేత గరిడేపల్లి సామాజిక పెన్షన్ల పెంపు కోసం ఆగస్టు ఒకటో తారీకు ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకులు జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహిత మాన్యశ్రీ మంద క్రిష్ణ మాదిగ ముఖ్య అతిధిగా హాజరవుతున్నారని ఈ కార్యక్రమంలో భాగంగా ఆధివారం గరిడేపల్లి మండల హెడ్ క్వార్టర్ నందు ఎంమ్మార్పిఎస్ ఎంఎస్పి ఎంజెఎఫ్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సన్నహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కళకారుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కోట వీరస్వామి మాదిగ, ఎంఆర్పిఎస్ ఎంఎస్పీ గరిడేపల్లి మండల కో ఆర్డినేటర్ కుర్రి వెంకన్న మాదిగలు హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎమ్మార్పిఎస్ గరిడేపల్లి మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి మాదిగ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వికలాంగులు వితంతువు వృద్ధులు ఒంటరి మహిళ చేనేత గీత కార్మిక మొదలైన ఆసరా పెన్షన్లు పెంపు కోసం ఆగస్టు ఒకటో తారీకు హుజుర్నగర్ లో జరగబోయే భారి భహిరంగ సభకు ముఖ్య అతిధిగా పధ్మశ్రీ మంద క్రిష్ణ మాదిగ హాజరవుతున్నారని హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని పెన్షన్ పొందుతున్న ప్రతి ఒక్క పెన్షన్ లబ్ధిదారులు మాదిగలు యువకులు చైతన్య వంతులు మేధావులు కళకారులు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు కోట వీరస్వామి , ఎంజెఎఫ్ మండల అధ్యక్షుడు బరిగెల విజయ్ కుమార్, ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ మండల కో ఆర్డినేటర్ కుర్రి వెంకన్న, మండల ప్రచార కార్యదర్శి కడప వీరస్వామి, సహాయ కార్యదర్శి ఆలంపల్లి శేఖర్,తాళ్ల మల్కాపురం ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు కోట దుర్గయ్య, రంగాపురం గ్రామ అధ్యక్షులు మీసాల అరవింద్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పోలే వెంకటేశ్వర్లు,పరెడ్డిగూడెం గ్రామ అధ్యక్షులు పిట్ట సత్యం, వృద్ధాప్య పింఛన్ పొందుతున్న అంజయ్య, వికలాంగుల పెన్షన్ పొందుతున్న పెండెం బిక్షం, బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం దేవరకొండ మండలం సెక్రటరీ జాయింట్ యూత్ సెక్రటరీ ఎన్నిక....



అక్షరవిజేత, దేవరకొండ
దేవరకొండ మండలం సెక్రటరీ గా నల్లగాసు కృష్ణయ్య యాదవ్ , జాయింట్ సెక్రటరీ ఎట్టేలి శ్రీశైలం యాదవ్ , జాయింట్ సెక్రెటరీ దుడ్డ దశరథ యాదవ్, బీమగోయిన శివ కుమార్లను సామజిక వేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిడాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతుమా మీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.అన్ని గ్రామాల్లో బిసి కమిటీ నిర్మాణం, బీసీ సమస్యలపై, బీసీలను చైతన్యం చేస్తూ,42 శాతం రిజర్వేషన్ పై ప్రభుత్వ మొండి వైఖరిని అందరికి వివరిస్తూ బిసి ల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చోళ్ళేటి భాస్కర చారి , వరికుప్పల శ్రీను ఆర్మీ , పున్న వెంకటేష్ నేతౌ,అప్పం వీరయ్య, గండూరి లక్ష్మణ్, రెడ్డి కోటేశ్వరరావు,ఏటెల్లి శ్రీశేలం యాదవ్,దుడ్డు దశరథ%శీ%, బి.శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా మాజీ సర్పంచ్ రాజు జన్మదిన వేడుకలు

అక్షర విజేత గజ్వేల్ :
గ్రామ అభివృద్ధి తో పాటు ప్రజా సంక్షేమంతో ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేస్తున్న మండల జగదేవపూర్ మండలం ధర్మారం గ్రామ ప్రజల ముద్దుబిడ్డ ధర్మారం గ్రామ మాజీ సర్పంచ్, కొరవి కృష్ణ స్వామి జిల్లా అధ్యక్షులు పిట్టల పిట్టల రాజు ముదిరాజ్ జన్మదినం సందర్భంగా ఆదివారం మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాగుల రాజు , మర్కుక్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మ్యాకల కనకయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళు ఆయురారోగ్యాలతో ఉండాలని జీవితంలో ఇంకా ఉన్నంత పదవులు స్వీకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో లింగారెడ్డిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ ,మండల ముదిరాజ్ సంఘం ఉప ఉపాధ్యక్షులు బాలకిషన్ ముదిరాజ్, మండల ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.



# ఎడవల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

అక్షర విజేత ముదిగొండ:-
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు సీఎంఆర్ ఎఫ్ చెక్కులు యడవల్లి గ్రామంలో పంపిణీ చేయడం జరిగింది.

1. దొంతగాని వెంకన్న% పుల్లయ్య కి.(12000)
2. పరికపల్లి రామయ్య కి (27,500)
3. పరిక పల్లి వెంకట్ నారాయణ కి (60000)
4. పరికపల్లి శ్రీ పూజిత కి (29,000)
5. చెరుకుపల్లి వెంకన్న కి.(27500)
6. వల్లాల వెంకటరాజు కి (24000)





ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దొంతగాని కాశయ్య , మధిర నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు కందిమల్ల వీరబాబు , ముదిగొండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెరుకుపల్లి రాంబాబు , ముదిగొండ మండల యూత్ అధ్యక్షులు దొంతగని నాగరాజు ,ఎడవెల్లి గ్రామం మాజీ సర్పంచ్ చెరుకుపల్లి వెంకటేశ్వర్లు , కందిమల్ల రామయ్య , పాదర్తి రాంప్రసాద్ , బాల సైదులు , గుంజులూరి పీరయ్య , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రిమల్లు భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలియడం జరిగింది.

# గత పాలకుల నిర్లక్ష్యంతోనే ధ్వంసమైన బ్రిడ్జి


### తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



అక్షర విజేత, తాండూరు
తాండూర్ కోడంగల్ రోడ్డు మార్గంలో ఉన్న కాగ్న నది పై కుంగిపోయిన బ్రిడ్జి ను ఆదివారం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన ఏ బ్రిడ్జి అయినా, ఏ ప్రాజెక్ట్ అయినా వారి కళ్ళ ముందే కుంగిపోవడం వాళ్ళ పనితనని కీ నిదర్శనమని అన్నారు.వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గలో కాగ్న నదిపై నిర్మించిన ప్రధాన బ్రిడ్జి కేవలం మూడు సంవత్సరాలోపే కుంగిపోవడం అనేది గత పాలకులకు ప్రజలపై కాదు కమీషన్లపై ఎంత శ్రద్ధ ఉందో అర్థమవుతుందని అన్నారు...అదేవిధంగా తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ అధికారులతో కలిసి ఆరా తీశారు. త్వరలోనే బ్రిడ్జి నిర్మాణం పై పూర్తి విచారణ చేసి ప్రభుత్వ పరమైన విచారణ తీసుకుంటామని అన్నారు..ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, డైరెక్టర్ ఉదయ భాస్కర్ రెడ్డి, కలాల్ చంద్రశేఖర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బంటు వేణుగోపాల్, పార్టీ నాయకులు ఉన్నారు.

## శిథిలమైన వంతెనను పరిశీలించిన బిజెపి నాయకులు

**తాండూరు పర్యటనకు వస్తున్న డిప్యూటీ సీఎం, మంత్రులను స్థానిక సమస్యలపై అడ్డుకుంటాం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉప్పరి రమేష్**



అక్షర విజేత, తాండూరు
తాండూర్ పట్టణ సమీపంలోని కాగ్న వాగుపై శిథిలమైన వంతెనను బిజెపి నాయకులు పరిశీలించారు. నాసిరకంగా వంతెననిర్మించిన కాంట్రాక్టర్ అందుకు సంబంధించిన పాలకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెండు సంవత్సరాలు కూడా పూర్తికాకుండానే 16 కోట్లతో నిర్మించిన వంతెన శిథిలం అవడం పట్ల బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈనెల 29న తాండూరు పర్యటనకు వస్తున్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులను స్థానిక సమస్యలపై అడ్డుకుంటామని చెప్పారు

